# సాక్షి 24|7

వైఎస్ఆర్ జిల్లా

సోమవారం 1-1-2018







క్షణ క్షణం ఉద్వేగం.... అందరూ సెల్‌ఫోన్లలోనూ.... రిస్ట్‌వాచ్‌లకేసి చూస్తున్నారు. ఆదివారం అర్ధరాత్రి టిక్..టిక్...టిక్...కౌంట్‌డౌన్ మొదలైంది. అంతటా ఆతృత... 11.57... 11.58... 11.59...ఆ తర్వాత ఎదురుచూసిన క్షణం రానేవచ్చింది. ఒక్కసారిగా దిక్కులు పిక్కటిల్లేలా యువత కేరింతలు. యువకులు రోడ్లపైకి దూసుకొచ్చి ఒకరినొకరు హత్తుకుని 'హ్యాపీ న్యూ ఇయర్' అంటూ పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కేరింతలతో బైకులపై విన్యాసాలు చేస్తూ వీధుల్లో కలియతిరిగారు. కడప నగరంలో ఆదివారం అర్ధరాత్రి నూతన సంవత్సరం సంబరాలు అంబరాన్ని అంటాయి.

## దూసుకొచ్చిన మృత్యువు



సుబ్బరాయుడు మృతదేహం వద్ద విలపిస్తున్న భార్య, కుమార్తె

తెల్లవారితే కొత్త సంవత్సరం.. పాత సంవత్సరానికి వీడ్కోలు పలికి కొత్త ఏడాదికి స్వాగతం పలికేందుకు అందరూ సన్నాహాలు చేసుకుంటున్నారు. పండ్లు.. స్వీట్లు.. కేకులు.. కొనుగోలు చేసేందుకు వచ్చిన జనంతో ప్రధాన రోడ్లన్నీ కిటకిటలాడిపోతున్నాయి. ఇంతలో ఓ వాహనం మృత్యుశకటంలా జనంపైకి దూసుకొచ్చింది. ముగ్గురి ప్రాణాలను కబళించింది. నూతన సంవత్సరంలో మూడు కుటుంబాలను శోకసంద్రంలో ముంచేసింది..

- 18లో ▶

## గండికోటకు జలం..
# రాజన్న పుణ్యం

**మూడు దశాబ్దాల కల నేరవేరుతోన్న వైనం**

- ✔ ప్రాణం పోసిన దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి
- ✔ అన్ని పనులు దాదాపుగా వైఎస్సార్ హయాంలోనే పూర్తి
- ✔ గండికోట టన్నెల్ నిర్మాణంతో చరిత్రలో వైఎస్సార్
- ✔ ఎన్నికల కోసమే ఉచ్చరిస్తూ వచ్చిన టీడీపీ అధినేత చంద్రబాబు


- 15లో ▶

**2004లో వైఎస్సార్ ప్రాజెక్టుకు రూపకల్పన**

| | |
|---|---|
| ప్రాజెక్టు వ్యయం: | రూ. 340 కోట్లు |
| నీటి సామర్థ్యం: | 26.85 టీఎంసీలు |
| టన్నల్ వ్యయం: | రూ. 370 కోట్లు |

వైఎస్సార్ హయాంలోనే 85 శాతం, 2014 నాటికి పనులు పూర్తి

వామికొండ, సర్వరాయసాగర్ ప్రాజెక్టులకు రూ. 140 కోట్లు కేటాయింపు






# జ్యోతిష్య బ్రహ్మ సురేష్‌బాబు

**కడప కార్పొరేషన్:** కడప నగరానికి చెందిన ఎం. సురేష్‌బాబు జ్యోతిష్య శాస్త్రంలో ప్రజలు, అభిమానుల ఆదరాభిమానాలతో జ్యోతిష్య బ్రహ్మగా పేరొందారు. 20 సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో జ్యోతిష్య పండితుడిగా సుపరిచితుడైన ఈయన ఆస్ట్రాలజీలోని పలు అంశాలపై పరిశోధనలు చేసి పట్టు సాధించారు. జ్యోతిష్య శాస్త్రంలో ఎంఏ చేసిన ఈయన రెండు తెలుగు రాష్ట్రాలలో పలువురు రాజకీయ నాయకులు, పారిశ్రామిక వేత్తలు, సినీరంగ ప్రముఖులు సైతం ఆయన జ్యోతిష్యం పట్ల అపార విశ్వాసం కలిగి ఉండటం విశేషం. దీనికి తోడు సురేష్‌బాబు నిర్ణయించిన ముహుర్తానికి ప్రారంభమైన పలు సినీ ప్రముఖుల చిత్రాలు సైతం సూపర్‌హిట్ కావడంతో ఈయన వద్దకు జ్యోతిష్యం చెప్పించుకొనేందుకు పలువురు తరలి వస్తున్నారు. ఇప్పటి వరకూ ఆయన 20వేల మందికి పైగా జ్యోతిష్యం చెప్పి విజయ పథంలో నడిపించారు.


భార్యాబిడ్డలతో సురేష్

### సమాజానికి తన వంతుగా...

కడప నగరానికి చెందిన సుదర్శనమ్మ, సుబ్బరాయుడల దంపతులకు జన్మించిన సురేష్‌బాబుకు చిన్నతనం నుంచే సేవా గుణం అలవడింది. తల్లి మరణానంతరం ఆమె జ్ఞాపకార్థం పలు క్రీడా పోటీలు నిర్వహించడం, చిన్నారులకు, అనాథలకు, రోగులకు, అభాగ్యులకు పండ్లు, వస్త్రదానం, అన్నదానం చేస్తుంటారు.

### ఆలస్య వివాహాలకు పరిష్కారం

ఇటీవల కాలంలో సమాజంలో చోటు చేసుకుంటున్న ఆలస్య వివాహాలపై జ్యోతిష్య పరంగా శోధించి స్త్రీ, పురుషులకు ఎందుకు వివాహాలు ఆలస్యమవుతున్నాయని గుర్తించడంతోపాటు, వివాహమైన వారు సుఖమయ జీవనం గడపక పోవడం, విడాకుల వరకూ వెళ్లడం వంటి అంశాలపై పరిశోధన చేసి పరిష్కారాలు కొనుగొని ప్రాజెక్టు రిపోర్టును రూపొందించి విశ్వవిద్యాలయ ఆచార్యులచే ప్రశంసలు అందుకున్నారు. విద్యార్థులు చదువు, వారు ఎంచుకునే రంగాల్లో ఏఏ స్థాయిల్లో రాణించగలరో ఆయన ముందే చెప్పగల సమర్థులు. సురేష్‌బాబు జన్మించిన జనవరి 1వ తేదీనే తన కుమారుడు కూడా జన్మిస్తాడని ముందుగానే జ్యోష్యం చెప్పి అక్షర సత్యం చేయడమే ఇందుకు నిదర్శనం.

### ప్రతి కర్మలోనూ జ్యోతిష్యం

పురాతన కాలం నుంచి నేటి వరకు నిలిచి ఉన్న విజ్ఞానశాస్త్రమే జ్యోతిష్యం. భారతీయ జీవనమంతా జ్యోతిష్యంతో ముడిపడి ఉంది. మనిషి ఆచరించే ప్రతి కర్మలోనూ, నిత్య విధుల్లోనూ వారికే తెలియని జ్యోతిష్య అంశాలున్నాయి. మానవుడు నిరంతరం అభివృద్ధి దిశలో పయనించేలా జ్యోతిష్యం చక్కటి మార్గం చూపుతుంది. ఆనారోగ్యం సంభవించినప్పుడు దానిని నివారించేది వైద్య శాస్త్రమైతే ఆ జబ్బు ఏ గ్రహ లోపం వల్ల సంభవించిందో జ్యోతిష్యం తెలుపుతుంది. అన్ని శాస్త్రాల కన్నా జ్యోతిష్య శాస్త్రం ఒక ముందుగానే పయనిస్తుంది. ఒక్కో గ్రహానికి చెందిన కాంతి మనిషిని ఒక్కో విధంగా ప్రభావితం చేస్తుంది. శరీరం ద్వారా గ్రహించలేని కిరణ సముదాయానికి వారి దశానుసారంగా దోషములేని రత్నాలను ధరించడం ద్వారా ఉత్తమ, ప్రశాంత, ఉత్తేజ, నిర్మల, ఆరోగ్యం, ఆనందమైన జీవితం గడపవచ్చు.

**– ముద్దల. సురేష్‌బాబు,**
**ఎంఏ(ఆస్ట్రాలజీ), కడప.**

# కారు ఢీకొని వృద్ధుడు మృతి

శేషయ్యగారిపల్లె(చెన్నూరు) :

అతివేగం ప్రాణాలు తీసింది. వేగంగా వెళుతున్న కారు రోడ్డు దాటుతున్న వృద్ధున్ని ఢీకొనడంతో అతడు అక్కడికక్కడే మృతి చెందారు. ఎస్ఐ రవికుమార్, స్థానికుల కథనం మేరకు వివరాలు.. శేషయ్యగారిపల్లెకు చెందిన తాటిగొట్ల నారాయణ(75) తమల పాకు తోటల్లో కూలీగా పనిచేస్తున్నారు.



మృతి చెందిన నారాయణ

రోజూ లాగే ఉదయాన్నే ఆకుతోటల్లో పనికి వెళుతూ రోడ్డు దాటుతుండగా కడప నుంచి మైదుకూరు వైపు వెళుతున్న కారు వేగంగా ఢీకొంది. దీంతో తీవ్రగాయాలైన నారాయణ సంఘటనా స్థలంలో మృతి చెందాడు. కారు డ్రైవర్ పరారయ్యేందుకు ప్రయత్నించగా దువ్వూరు వద్ద పట్టుకున్నారు. మృతునికి భార్య, ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం రిమ్స్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో విద్యార్థి...



మృతి చెందిన ఖలీల్ (ఫైల్)

రాయచోటిటౌన్: బైక్‌ను లారీ ఢీకొన్న ప్రమాదంలో విద్యార్థి మృతి చెందాడు. రాయచోటి పట్టణ పరిధిలోని మాసాపేటకు చెందిన ప్రొద్దుటూరు కుళాయప్ప కుమారుడు ఖలీల్ తన స్నేహితులు మణిరత్నం, ప్రతాప్‌లతో కలిసి వేంపల్లె వైపు బైక్‌లో వెళుతున్నారు. రాయచోటి – వేంపల్లె రోడ్డులోని గొల్లపల్లె సమీపంలో రింగ్ రోడ్డు వద్దకు రాగానే లారీని విద్యార్థులు బలంగా ఢీకొనడంతో ఖలీల్ తలకు బలమైన గాయాలవడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మణిరత్నంకు చేతులు, తలకు గాయాలయ్యాయి. స్థానికులు గమనించి 108 వాహనంలో క్షతగాత్రులను రాయచోటి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి ప్రథమ చికిత్స అందజేశారు. మెరుగైన చికిత్స కోసం మణిరత్నంను కడప రిమ్స్‌కు తరలించారు. కాగా, ప్రమాదంలో ప్రతాప్‌కు చిన్నచిన్న గాయాలయ్యాయి. ఈ మేరకు ట్రాఫిక్ ఎస్ఐ మహమ్మద్ రఫీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. వీరు సాయి ఇంజనీరింగ్ కళాశాలలో సెకండ్ ఇయర్ చదువుతున్నారు.

## గుర్తు తెలియని మహిళ మృతి



పోరుమామిళ్ల: ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం సాయంత్రం ఓ గుర్తు తెలియని మహిళ(45) మృతి చెందిందని ఏఎస్ఐ పుల్లన్న తెలిపారు. స్థానిక ఆర్టీసీ బస్టాండులో శనివారం ఉదయం నీరసంతో ఓ గుర్తు తెలియని మహిళ పడిపోగా, 108 సిబ్బంది ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. అయితే ఆమె వివరాలు తెలియరాలేదు. చికిత్స పొందుతూ సాయంత్రం మృతి చెందగా, కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మృతురాలిని గుర్తు పట్టినవారు 9121100630, 9121100631 నంబర్లతో సంప్రదించాలని ఏఎస్ఐ సూచించారు.

# ప్రతి పేదవాడి అభ్యున్నతికే నవరత్నాలు

రైల్వేకోడూరు అర్బన్:


మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు

రాష్ట్రంలోని పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే వైఎస్‌ఆర్‌సీపీ లక్ష్యమని రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. మండలంలోని బొజ్జవారిపల్లి పంచాయతీలో గడపగడపకు వైఎస్‌ఆర్, రచ్చబండ నిర్వహిం చారు. గ్రామంలో తిరిగి ప్రజలతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకొన్నారు.

ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నవరత్న పథకాలు పేదవాడి జీవితాన్ని మారుస్తాయన్నారు. ప్రజా సమస్యలు క్షేత్ర స్థాయిలో స్వయంగా తెలుసుకోవడానికి ఏన్నోకష్టాలు పడుతూ వైఎస్ జగన్ ప్రజాసంకల్ప యాత్ర చేస్తున్నారని తెలిపారు. దళితవాడల్లో ఉచితంగా కరెంటు ఇస్తామన్నారు. 45సంవత్సరాలకే పింఛన్, వేలిముద్రలు లేకుండా రేషన్, ప్రతి పేదవాడికి ఇల్లు, వైద్యం, చదువు ఉచితంగానే అందిస్తామన్నారు. ధనం కోసం పార్టీలు మారేవారికి భయపడవద్దన్నారు, అందరికి అందుబాటులో ఉంటూ అండగా ఉంటానన్నారు. మళ్లీ రాజన్న పాలన రావాలంటే జగన్ ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి పంజం సుకుమార్‌రెడ్డి, పట్టణ కన్వీనర్ సీహెచ్ రమేష్, నియోజకవర్గ అధికార ప్రతినిధి మందల నాగేంద్ర, జిల్లాస్టీరింగ్ కమిటీ ఆర్‌వీ రమణ, బీసీ సెల్ ప్రధానకార్యదర్శి యనమాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్కూటర్ ఢీకొని వ్యక్తి మృతి

- స్కూటరిస్టుకు తీవ్ర గాయాలు

**చిట్వేలి:** మండలంలోని కేకే వడ్డిపల్లి వద్ద ఆదివారం రాత్రి చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో రాయని సుబ్బరాయుడు (70) మృతి చెందాడు. స్కూటరిస్టు హరితేజకు తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళ్తె.. గొల్లపల్లికి చెందిన హరితేజ చిట్వేలిలోని ఓ ఫొఇ స్టుడియోలో పని చేస్తూ జీవనం సాగించేవాడు. ఆదివారం రాత్రి తన అప్పాచి 180 వాహనానికి పెట్రోలు పట్టించుకుని వస్తుండగా కేకే వడ్డిపల్లి వద్దకు రాగానే ఏదురుగా వేగంతో వస్తున్న ఓ వాహనాన్ని తప్పించబోయి నడిచి వస్తున్న సుబ్బరాయుడును ఢీ కొట్టాడు. దీంతో సుబ్బరాయుడు, హరితేజ తీవ్రంగా గాయపడ్డారు. వీరిని108 వాహనంలో ప్రభుత్వాసుత్రికి తరలించగా, సుబ్బరాయుడు అప్పటికే చనిపోయినట్లు వైద్యులు తెలిపారు. తీవ్రంగా గాయపడిన హరితేజను తిరుపతికి రెఫర్ చేశారు. సంఘటనాస్థలాన్ని ఎస్ఐ డాక్టర్ నాయక్ సిబ్బందితో పరిశీలించారు. వివరాలు ఆరా తీశారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు. సుబ్బరాయుడు మృతితో కేకే వడ్డిపల్లిలో విషాద ఛాయలు అలముకున్నాయి. పెద్ద దిక్కును కోల్పోయామని మృతుడి కుటుంబసభ్యులు విలపించారు.



మృతి చెందిన రాయని సుబ్బరాయుడు, తీవ్రగాయాల పాల్తైన హరితేజ

## పాతపెన్షన్ పునరుద్ధరించే వరకూ ఉద్యమం

- యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మిరాజా

**కడప ఎడ్యుకేషన్:** కాంట్రిబ్యూటరీ పెన్షన్‌ను రద్దు చేసి పాత పెన్షన్‌ను పునరుద్ధరించేవరకూ ఉద్యమం జరుగుతుందని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మిరాజా పేర్కొన్నారు. కడపలోని యూటీఎఫ్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన యూటీఎఫ్ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యోగుల జీవిత భద్రత కోసం సంఘాలు పోరాటి సాధించుకున్న పెన్షన్ హక్కును కాలరాస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాంట్రిభ్యూటరీ పెన్షన్‌ను అమలులోకి తెచ్చాయని అన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో టీడీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్ష ప్రధానకార్యదర్శులు విజయకుమార్, సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆకేపాటి నూతన సంవత్సర శుభాకాంక్షలు



**రాజంపేట:** కొత్త ఏడాదిలో ప్రతి ఒక్కరికి సుఖ,సంపదలు, ఆయురారోగ్యాలు కలగాని వైఎస్సార్‌సీపీ రాజంపేట పార్లమెంటరీ జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి ఆకాంక్షించారు. 2018 నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా వాసులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే వైఎస్సార్‌సీపీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ ఆనందంగా జీవించాలని దేవున్ని ప్రార్థిస్తున్నట్టు తెలిపారు.

# సీపీఎస్ రద్దు కోసం రాష్ట్రవ్యాప్త ఉద్యమాలు



సమావేశంలో మాట్లాడుతున్న పెన్షన్‌సాధన సమితి జిల్లా కన్వీనర్ కేవీ శివారెడ్డి

**కడప ఎడ్యుకేషన్:** సీపీఎస్ రద్దు కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు ఉధృతం చేయడానికి ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మిక సంఘాలన్ని ఒక్కటి కావాలని జిల్లా పెన్షన్ సాధన సమితి పిలుపునిచ్చింది. కడపలోని ఎన్‌జీవోహోంలో ఆదివారం జిల్లా కన్వీనర్ కేవీ శివారెడ్డి ఆధ్యక్షతన జిల్లా పెన్షన్ సాధన సమితి సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి, యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మిరాజా హాజరై మాట్లాడారు. సీపీఎస్ రద్దు కోసం రాష్ట్రంలో పెన్షన్ సాధన సమితి ఏర్పాటు చేశామన్నారు. జనవరి 9న తాలుకా స్థాయిలో రెండవ దశ ఫిబ్రవరి 10న జిల్లా కేంద్రాలలో ధర్నా, మార్చిలో చలో అసెంబ్లీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యూటీఎఫ్, ఎస్టీయూ ,పీఆర్‌టీయూ, ఆర్‌యూపీ హెచ్‌ఎం సంఘం నాయకులు పాల్గొన్నారు.

# దర్గా ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీ

బద్వేలు :

పోరుమామిళ్ల పట్టణంలోని ఉద్దికట్ట వీధిలో పునర్నిర్మాణం చేసిన దర్గా ప్రారంభోత్సవ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి పాల్గొన్నారు. ప్రస్తుతం దర్గాలో జరుగుతున్న గ్యా ర్మి పండుగలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దర్గాలో డీసీ గోవిందరెడ్డి టోపీ ధరించి ఫతేహా చేశారు. అనంతరం అక్కడున్న స్థానికులతో మాట్లాడారు. పలువురు వారి సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఉద్దికట్ట వీధిలో పలు రోడ్లు లోతట్టు ప్రాంతంలో ఉన్నాయని, చిన్న పాటి వర్షాలు పడితే తాము నడిచేందుకూ ఇబ్బందులు పడుతున్నామని చెప్పారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్సీ రానున్న మార్చిలో ఎంపీ నిధులు వెచ్చించి లోతట్టు ప్రాంతాలలోని రోడ్లను ఎత్తు చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ చిత్తా విజయప్రతాప్‌రెడ్డి, పార్టీ మండల కన్వీనరు సి.బాష, నాయకులు కరెంట్‌రమణారెడ్డి, కల్లూరు రామకృష్ణారెడ్డి, వసంతరాయలు, చిత్తా రవిప్రకాష్‌రెడ్డి, హబీబ్, చాపాటి లక్ష్మీ నారాయణరెడ్డి, కొండయ్య, బూతప్ప, ఓబయ్య, బ్రహ్మన్న, సద్దాం తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో కడప మీదుగా రైళ్ల రాకపోకలు

కడప రైల్వేస్టేషన్ నుంచి ప్రతిరోజు వివిధ ప్రాంతాలకు పదుల సంఖ్యలో రైళ్లు రాకపోకలు సాగిస్తుంటాయి. ఈ రైళ్లలో లక్షలాది మంది ప్రయాణం సాగిస్తుంటారు. రైళ్ల రాకపోకల వివరాలను తెలుసుకునేందుకు కడప రైల్వే విచారణ కేంద్రం 08562–242131 నెంబరులో సంప్రదించవచ్చు. పలు రైళ్ల రాకపోకల వివరాలు ఇలా..

కడప కోటిరెడ్డి సర్కిల్

| రైలు నెంబరు | రైలు పేరు | ఎక్కడి నుంచి ఎక్కడికి | వచ్చే సమయం | వెళ్లే సమయం | |
|---|---|---|---|---|---|
| 19419 | అహ్మదాబాద్ ఎక్స్‌ప్రెస్ | చెన్నై–అహ్మదాబాద్ | 00.33 | 00.35 | (సోమ, శుక్ర) |
| 11018 | లోకమాన్య తిలక్ | కరైకల్–లోకమాన్య తిలక్ | 03.28 | 03.30 | (మంగళ) |
| 16354 | నాగర్‌కోయిల్ | నాగర్‌కోయిల్–కాచిగూడ | 03.28 | 03.30 | (బుధ) |
| 11028 | మెయిల్ | చెన్నై–ముంబయి | 04.48 | 04.50 | |
| 16352 | జయంతి ఎక్స్‌ప్రెస్ | కన్యాకుమారి–ముంబయి | 05.58 | 06.00 | |
| 12707 | సంపర్క్ క్రాంతి | తిరుపతి–నిజాముద్దీన్ | 07.58 | 08.00సోమ,బుధ, శుక్ర | |
| 17417 | షిర్డి ఎక్స్‌ప్రెస్ | తిరుపతి–సాయినగర్ | 09.13 | 09.15 | (మంగళ) |
| 11044 | లోకమాన్యతిలక్ | మధురై–లోకమాన్యతిలక్ | 09.13 | 09.15 | (ఆదివారం) |
| 57274 | ఇంటర్‌సిటి ప్యాసింజర్ | తిరుపతి–హుబ్లి | 09.10 | 09.15 | |
| 77405 | పెండ్లిమర్రి ప్యాసింజర్ | కడప–పెండ్లిమర్రి | -- | 09.15ఆదివారం మినహా | |
| 12164 | దాదర్ ఎక్స్‌ప్రెస్ | చెన్నై–దాదర్ | 11.13 | 11.15 | |
| 77402 | నంద్యాల ప్యాసింజర్ | కడప–నంద్యాల | -- | 12.40ఆదివారం మినహా | |
| 56011 | అర్కోణం ప్యాసింజర్ | అర్కోణం–కడప | 12.40 | -- | |
| 17419 | వాస్కోడిగామా ఎక్స్‌ప్రెస్ | తిరుపతి–వాస్కోడిగామా | 13.33 | 13.35 | (గురువారం) |
| 16003 | నాగర్‌సోల్ | చెన్నై–నాగర్‌సోల్ | 13.33 | 13.35 | (ఆదివారం) |
| 16733 | ఓకా ఎక్స్‌ప్రెస్ | రామేశ్వరం–ఓకా | 13.58 | 14.00 | (శనివారం) |
| 17605 | కాచిగూడ | మంగుళూరు–కాచిగూడ | 13.58 | 14.00 | (మంగళ, ఆది) |
| 11042 | దాదార్ | చెన్నై–ముంబయి | 16.48 | 16.50 | |
| 12793 | రాయలసీమ | తిరుపతి–నిజామాబాద్ | 18.38 | 18.40 | |
| 11074 | లోకమాన్య తిలక్ | చెన్నై–లోకమాన్య తిలక్ | 19.43 | 19.45 | (మంగళ) |
| 77404 | ప్యాసింజర్ | కడప–నంద్యాల | -- | 20.05 | |
| 12798 | వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ | చిత్తూరు–కాచిగూడ | 21.08 | 21.10 | |
| 17651 | చెంగల్పట్టు | చెంగల్పట్టు–కాచిగూడ | 22.15 | 22.17 | |
| 17415 | హరిప్రియ ఎక్స్‌ప్రెస్ | తిరుపతి–కొల్హాపూర్ | 23.18 | 23.20 | |
| 16352 | నాగర్‌కోయిల్ | నాగర్‌కోయిల్–ముంబయి | 23.48 | 23.50 | (ఆది, మంగళ) |
| 17622 | ఔరంగబాద్ ఎక్స్‌ప్రెస్ | రేణిగుంట–ఔరంగబాద్ | 23.48 | 23.50 | (శని) |
| 16353 | నాగర్‌కోయిల్ ఎక్స్‌ప్రెస్ | కాచిగూడ–నాగర్‌కోయిల్ | 00.03 | 00.05 | (గురు) |
| 17420 | వాస్కోడిగామా ఎక్స్‌ప్రెస్ | వాస్కోడిగామా–తిరుపతి | 00.35 | 00.37 | (శనివారం) |
| 17652 | ఎగ్మోర్ ఎక్స్‌ప్రెస్ | కాచిగూడ–చెంగల్పట్టు | 00.58 | 01.00 | |
| 16734 | రామేశ్వరం ఎక్స్‌ప్రెస్ | ఓకా–రామేశ్వరం | 02.59 | 03.00 | (గురు) |
| 12794 | రాయలసీమ ఎక్స్‌ప్రెస్ | నిజామాబాద్–తిరుపతి | 03.28 | 03.30 | |
| 17416 | హరిప్రియ ఎక్స్‌ప్రెస్ | కొల్హాపూర్–తిరుపతి | 04.18 | 04.20 | |
| 12797 | వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ | కాచిగూడ–చిత్తూరు | 04.28 | 04.30 | |
| 11017 | కరైకల్ ఎక్స్‌ప్రెస్ | లోకమాన్య తిలక్–కరైకల్ | 04.58 | 05.00 | (ఆది) |
| 16351 | బాలాజీ ఎక్స్‌ప్రెస్ | ముంబయి–నాగర్‌కోయిల్ | 06.58 | 07.00 | (ఆది, బుధ) |
| 11073 | లోకమాన్య ఎక్స్‌ప్రెస్ | లోకమాన్య తిలక్–చెన్నై | 07.08 | 07.10 | (మంగళ) |
| 77401 | డెమో ప్యాసింజర్ | నంద్యాల–కడప | -- | 10.00 | |
| 11041 | దాదర్ | ముంబయి–చెన్నై | 10.03 | 10.05 | |
| 16004 | నాగర్‌సోల్ ఎక్స్‌ప్రెస్ | నాగర్‌సోల్–చెన్నై | 10.38 | 10.40 | |
| 19420 | అహ్మదాబాద్ ఎక్స్‌ప్రెస్ | అహ్మదాబాద్–చెన్నై | 10.58 | 11.00 | గురు, ఆది |
| 16381 | జయంతి ఎక్స్‌ప్రెస్ | ముంబాయి–కన్యాకుమారి | 11.43 | 11.45 | |
| 77406 | ప్యాసింజర్ | పెండ్లిమర్రి–కడప | -- | 11.50 | సోమ, శని |
| 12163 | ఎగ్మోర్ ఎక్స్‌ప్రెస్ | దాదార్–చెన్నై | 13.58 | 14.00 | |
| 17606 | మంగుళూరు ఎక్స్‌ప్రెస్ | కాచిగూడ–మంగుళూరు | 14.20 | 14.42 | మంగళ,శుక్ర |
| 56012 | అర్కోణం ప్యాసింజర్ | కడప–అర్కోణం | -- | 14.45 | |
| 57273 | హుబ్లీ ప్యాసింజర్ | హుబ్లీ–తిరుపతి | 16.50 | 17.00 | |
| 17621 | ఔరంగబాద్ ఎక్స్‌ప్రెస్ | ఔరంగబాద్–రేణిగుంట | 17.33 | 17.35 | శని |
| 12708 | సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్ | నిజాముద్దీన్–తిరుపతి | 18.29 | 18.30 | సోమ,గురు,శని |
| 11043 | మధురై ఎక్స్‌ప్రెస్ | లోకమాన్య తిలక్–మధురై | 19.23 | 19.25 | శుక్రవారం |
| 17418 | షిర్డి ఎక్స్‌ప్రెస్ | సాయినగర్–తిరుపతి | 19.58 | 20.00 | గురు |
| 77413 | డెమో ప్యాసింజర్ | నంద్యాల–కడప | 19.55 | -- | సోమ, శని |
| 11027 | మెయిల్ ఎక్స్‌ప్రెస్ | ముంబయి–చెన్నై | 20.58 | 21.00 | |

# సామాజిక సేవలోనూ ముందుండాలి



కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ, జేసీ2

**కడప ఎడ్యుకేషన్:** ఉపాధ్యాయ సమస్యల సాధనతోపాటు సామాజిక సేవలోనూ ముందుండాలని ఎమ్మెల్సీ కత్తి నరసింహా రెడ్డి, జాయింట్ కలెక్టర్ -2 శివారెడ్డి అన్నా రు. కడపలో ఆదివారం ఎస్టీయూ నగరశాఖ అధ్వర్యంలో ఎస్టీయూ-2018 క్యాలెండర్‌తోపాటు డైరీని ఆవిష్కరించారు. ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు సుబ్రమణ్యంరాజు, ప్రధాన కార్యదర్శి బాలగంగిరెడ్డి, నగర అధ్యక్షుడు మహబూబ్‌బాషా, ఆర్థిక కార్యదర్శి వాజిద్, రాష్ట్ర మున్సిపల్ కన్వీనర్ రవిశంకర్‌రెడ్డి, రఘునాథ రెడ్డి, ఇలియాస్‌బాషా పాల్గొన్నారు.

# కేలండర్ ఆవిష్కరణ

**కడప కార్పొరేషన్:** జనవికాస్ సేవా సమితి ఆధ్వర్యంలో రూపొందించిన 2018 నూతన సంవత్సర కేలండర్‌ను కడప డీఎస్పీ మాసుం బాషా ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్‌పై అవగాహన, డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తే వేసే శిక్షలు, ఎల్‌హెచ్ఎంఎస్, సేవ్ గర్ల్ చైల్డ్ వంటి అంశాలపై కేలండర్ ముద్రించడం అభినందనీయమన్నారు.జనవికాస్ సేవా సమిత అధ్యక్షుడు ఎస్ఎండీ తాహీర్, అలీబాషా, మస్తాన్‌బాషా, వాజిద్, సికిందర్, సద్దాం హుస్సేన్, గౌస్‌ఖాన్, రాజశేఖర్, షరీఫ్ పాల్గొన్నారు.





## భవిష్యం

**మేషం:** ఉత్సాహం, పట్టుదలతో ముందుకు సాగుతారు. ఆర్థిక విషయాలు సంతృప్తినిస్తాయి. పనులు విజయవంతంగా పూర్తి. వ్యాపారవృద్ధి. ఉద్యోగులకు అనుకూలం.

**వృషభం:** సన్నిహితులతో ముఖ్య విషయాలు చర్చిస్తారు. ఆలయాలు సందర్శిస్తారు. పనుల్లో స్వల్ప ఆటంకాలు. వ్యాపారాలు కొద్దిపాటి లాభాలు. ఉద్యోగులకు మార్పులు ఉండవచ్చు.

**మిథునం:** బంధువుల కలయిక. విందువినోదాలు. పనుల్లో పురోగతి. ఆధ్యాత్మిక చింతన. వాహనయోగం. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు ప్రోత్సాహం.



**కర్కాటకం:** శ్రమకు ఫలితం కాస్త కనిపిస్తుంది. పనుల్లో జాప్యం. ఆర్థిక పరిస్థితి మందగిస్తుంది. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు నత్తనడకన సాగుతాయి.

**సింహం:** దూరపు బంధువుల కలయిక. విందు వినోదాలు. యత్నకార్యసిద్ధి. మీ అంచనాలు నిజమవుతాయి. వ్యవహారాలలో విజయం. వ్యాపార, ఉద్యోగాలలో ముందడుగు వేస్తారు.

**కన్య:** అనుకున్న పనుల్లో విజయం. ఆప్తుల నుంచి ఆహ్వానాలు అందుతాయి. ఒక సమాచారం ఊరటనిస్తుంది. ఆలయ దర్శనాలు. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహవంతంగా ఉంటుంది.

**తుల:** రుణాలు చేస్తారు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. బంధువులతో తగాదాలు. పనులు నెమ్మదిగా సాగుతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిడులు.

**వృశ్చికం:** కుటుంబసమస్యలు. ఆర్థిక ఇబ్బందులు. పనులు నిదానంగా సాగుతాయి. ఆలయాలు సందర్శిస్తారు. వ్యాపారాలు స్వల్పంగా లాభిస్తాయి. ఉద్యోగులకు బాధ్యతలు పెరుగుతాయి.

**ధనుస్సు:** కొత్త కార్యక్రమాలు చేపడతారు. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. పలుకుబడి పెరుగుతుంది. బంధువులతో సఖ్యత. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహవంతంగా ఉంటాయి.

**మకరం:** శుభకార్యాలకు హాజరవుతారు. ఆర్థికాభివృద్ధి. కీలక నిర్ణయాలు. వ్యవహారాలలో విజయం. ఆప్తుల నుంచి ఆహ్వానాలు. వృత్తి, వ్యాపారాలు అనుకూలిస్తాయి.

**కుంభం:** రాబడి కన్నా ఖర్చులు అధికం. పనులు నిదానంగా సాగుతాయి. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. బంధువులతో వివాదాలు. వృత్తి, వ్యాపారాలు సాదాసీదాగా ఉంటాయి.

**మీనం:** మిత్రులతో మాటపట్టింపులు. ధన వ్యయం. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. చేపట్టిన పనులు నిదానంగా సాగుతాయి. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప మార్పులు.

– సింహంభట్ల సుబ్బారావు

# ఎంఈఓల సంఘం జిల్లా అధ్యక్షుడిగా పాలెం నారాయణ

కడప ఎడ్యుకేషన్:



పాలెం నారాయణ జిల్లా అధ్యక్షుడు



వెంకట్రామిరెడ్డి ప్రధాన కార్యదర్శి



నాగమునిరెడ్డి గౌరవాధ్యక్షుడు



జాఫర్‌సిద్దిక్ కోశాధికారి

జిల్లాలోని మండల విద్యాశాఖాధికారుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామని ఎంఈఓల సంఘం జిల్లా అధ్యక్షుడు పాలెం నారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్రామిరెడ్డి, జిల్లా గౌరవాధ్యక్షుడు ఉండేలా నాగమునిరెడ్డి తెలిపారు. కడపలోని మండల వనరుల కేంద్రంలో ఆదివారం మండల విద్యాశాఖాధికారులకు జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందులో ఎంఈఓల సంఘం జిల్లా అధ్యక్షుడుగా పాలెం నారాయణ(కడప), జిల్లా ప్రధాన కార్యదర్శిగా వి. వెంకట్రామిరెడ్డి(తొండూరు), జిల్లా గౌరవాధ్యక్షుడిగా ఉండేల నాగమునిరెడ్డి(సీకే దిన్నె), గౌరవ సలహాదారుగా కృష్ణమూర్తి(చెన్నూరు), కోశాధికారిగా జాఫర్‌సాధిక్(వీఎన్‌పల్లె)లను ఎన్నుకున్నారు. జిల్లాలోని మూడు డివిజన్‌ల నుంచి ఉపాధ్యక్షులుగా శ్రీనివాసులు(కలసపాడు), విజయబాస్కర్‌రెడ్డి(ముద్దనూరు), పెంచలయ్య(గాలివీడు), సంయుక్త కార్యదర్శులుగా లిల్లెమ్మ(వల్లూరు), ఓబులేసు(కొండాపురం), రాముడు(రైల్వేకోడూరు), ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా సుజాత(పెండ్లిమర్రి), బాలఓబయ్య(ఎస్ఏ కాశినాయన), రామోహన్‌రెడ్డి(వేముల), బాలపీరమ్మ (యర్రగుంట్ల), వెంటటేష్‌నాయక్(సుండుపల్లె), పద్మజ (ఓబుల వారిపల్లె), కోఆప్షన్ సభ్యులుగా రవీంద్రనాయక్(చక్రాయపేట), చెంగల్‌రెడ్డి(రాజంపేట), మస్తాన్‌రెడ్డి(మైలవరం), పద్మలత(మైదుకూరు), వీరారెడ్డి(పులివెందుల), పుల్లయ్య(బ్రహ్మంగారిమఠం)లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు పాలెం నారాయణ మాట్లాడుతూ ఎంఈఓల సమస్యల పరిష్కారం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.

# సెయిలింగ్ పోటీల్లో భారత్ విజయకేతనం

### ముగిసిన అంతర్జాతీయ పోటీలు



సెయిలింగ్ పోటీలను పర్యవేక్షిస్తున్న పోర్టు ఉద్యోగులు

**ముత్తుకూరు:** శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా ముత్తుకూరు మండలం కృష్ణపట్నంపోర్టులో నాలుగు రోజులుగా నిర్వహించిన 9వ ఎడిషన్ ఇంటర్నేషనల్ యూత్ సెయిలింగ్ కాంపిటిషన్ ఆఫ్ ఇండియా' పోటీలు ఆదివారం ముగిశాయి. చివరి రోజున జరిగిన ఫైనల్స్‌లో వివిధ దేశాల వేగాన్ని అధిగమించి భారత దేశం విజయ బావుటా ఎగురవేసింది. లేజర్–47 విభాగంలో భారత్‌కు చెందిన హర్షిత్ తోమర్ ప్రథమ, సమ్సురావు ద్వితీయ, టీ చిత్రష్ తృతీయ స్థానాలు కైవసం చేసుకొన్నారు. లేజర్ రేడియల్ విభాగంలో భారత్‌కు చెందిన విష్ణుశరవణన్ ప్రథమ, కెనడాకు చెందిన ట్యాయ్ స్టెఫినెక్ ద్వితీయ, భారత్‌కు చెందిన గోవింద బైరాగి తృతీయ స్థానాలు సాధించారు. లేజర్–420 విభాగంలో భారత్‌కు చెందిన అన్వన్యబేహాన్ ప్రథమ, భరత్ ద్వితీయ, పునీత్‌కుమార్‌సాహు తృతీయ స్థానాలను సొంతం చేసుకున్నారు. ఆప్టిమస్ విభాగంలో ఇండోనేషియాకు చెందిన రామ్‌దాన్ టిటో ప్రథమ, స్వీడన్‌కు చెందిన అలెగ్జాండర్ బేడిన్ ద్వితీయ, భారత్‌కి చెందిన ఈ దుర్గాప్రసాద్ తృతీయ స్థానాలు సొంతం చేసుకున్నారు. ఆప్టిమస్ గ్రీన్ విభాగంలో భారత్‌కు చెందిన బేతమల్ల సచిన్ ప్రథమ, పీ విశ్వనాథ్ ద్వితీయ, ఆర్యన్ ఆనంద్ తృతీయ స్థానాలు సాధించారు. కృష్ణపట్నంపోర్టు పోర్టు సౌత్ బెర్తుల వద్ద జరిగిన ఈ పోటీల్లో 11 దేశాలకు చెందిన 160 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.

# శభాష్ మహమ్మద్ రఫీ



పోటీలకు ఎంపికైన విద్యార్థి మహమ్మద్ రఫీతో హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

**రాయచోటి రూరల్ :** స్థానిక మాసాపేట ఉన్నత పాఠశాలకు చెందిన మహమ్మద్ రఫీ అనే విద్యార్థి అందరి దగ్గర శభాష్ అనిపించుకుంటున్నాడు. 'ప్లాస్టిక్ వ్యర్థాలను నాశనం చేసే ప్రాజెక్టు'తో జిల్లా స్థాయి పోటీల్లో 29,30 తేదీల్లో కడప గాంధీ నగర్ మున్సిపల్ హైస్కూల్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన జవహర్‌లాల్ నెహ్రూ సైన్స్, గణిత, పర్యావరణ ప్రదర్శన –2017లో తమ విద్యార్థి రూపొందించిన ప్రాజెక్టు ప్రథమ స్థానం పొంది , రాష్ట్ర పోటీలకు ఎంపికైందని ఆదివారం ఆ పాఠశాల హెచ్‌ఎం మడితాటి నరసింహారెడ్డి పేర్కొన్నారు. భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు ఆంజినేయులు, విజయభాస్కర్ రెడ్డిల ఆధ్వర్యంలో 9వ తరగతి విద్యార్థి మహమ్మద్ రఫీ జీవ వ్యర్థాల ప్రమాదాలు–నిర్వహణ అనే అంశంపై ప్రాజెక్టును రూపొందించారని తెలిపారు. ఈ ప్రాజెక్టునే రాష్ట్ర స్థాయిలో జనవరి 3,4,5 తేదీల్లో నెల్లూరులో ప్రదర్శించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని ఉపాధ్యాయులు , హె చ్‌ఎం, సిబ్బంది అభినందించారు. అనంతరం విద్యార్థి మహమ్మద్ రఫీ మాట్లాడుతూ ఆసుపత్రిలో ఉపయోగించి బయటపడవేసే ప్లాస్టిక్ వ్యర్థాలను సురక్షిత పద్ధతుల ద్వారా ఏ విధంగా నాశనం చేయవచ్చో తమ ప్రాజెక్టులో వివరించినట్లు చెప్పారు. కాలుష్య నివారణ కోసం ఈ ప్రాజెక్టు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.

# వైఎస్ఆర్‌సీపీలో పలువురికి పదవులు

**కడప కార్పొరేషన్:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో జిల్లాకు చెందిన పలువురికి పదవులు లభించాయి. పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈ నియామకాలు జరిగాయి. కోడూరుకు చెందిన వి. సాయి కిషోర్ రెడ్డిని రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా, మైదుకూరుకు చెందిన జి. సుబ్రమణ్యంను రాష్ట్ర బీసీసెల్ ప్రధాన కార్యదర్శిగా, ఎం. నాగసుబ్బారెడ్డిని స్టేట్ పంచాయతీరాజ్ వింగ్ కార్యదర్శిగా నియమించారు. అలాగే పులివెందులకు చెందిన ఏ. మహమ్మద్ రఫీని స్టేట్ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శిగా, వల్లెపు వరప్రసాద్‌ను పులివెందుల మున్సిపల్ అధ్యక్షుడిగా, కమలాపురం నియోజకవర్గానికి చెందిన పి. శివకుమార్‌రెడ్డిని స్టేట్ పంచాయతీరాజ్ వింగ్ ప్రధాన కార్యదర్శిగా, కె. బాలకృష్ణారెడ్డిని వీఎన్ పల్లి మండలం యూత్ వింగ్ అధ్యక్షుడిగా నియమించారు. రాయచోటికి చెందిన టి. యువకిశోర్‌ను రాజంపేట పార్లమెంటు యూత్ వింగ్ అధ్యక్షుడిగా, జె.యోబినైజర్‌ను రాజంపేట పార్లమెంటు యూత్ వింగ్ జాయింట్ సెక్రటరీగా, జమ్మలమడుగు నియోజకవర్గానికి చెందిన కోండూరు వాసుదేవరెడ్డిని ఆర్ఎస్ కొండాపురం పట్టణ అధ్యక్షుడిగా, షేక్ అబ్దుల్ ఖాదర్‌ను ఆర్ఎస్ కొండాపురం మండల మైనార్టీసెల్ అధ్యక్షుడిగా, సి. లక్ష్మినాథ్‌రెడ్డిని ఆర్ఎస్ కొండాపురం మండలం యూత్ వింగ్ అధ్యక్షుడిగా నియమించారు.

# యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పాకా సురేష్

**కడప కార్పొరేషన్:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పాకా సురేష్‌కుమార్ నియమితులయ్యారు. ఆ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. పాకా సురేష్ కడప నగరపాలక సంస్థలో 47వ డివిజన్ కార్పొరేటర్‌గా ఉన్నారు. ఈ సందర్భంగా పాకా సురేష్ స్పందిస్తూ తన నియామకానికి కృషి చేసిన పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు జక్కంపూడి రాజా, ఎంపీ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యేలు రవీంద్రనాథ్‌రెడ్డి, అంజద్ బాషా, మేయర్ సురేష్‌బాబులకు కృతజ్ఞతలు తెలిపారు.

## తిరుమల సమాచారం

తిరుమలలో ఆదివారం భక్తుల రద్దీ చాలా తగ్గింది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 6 కంపార్ట్‌మెంట్లు మాత్రమే నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

| | | |
|---|---|---|
| ఉచిత గదులు | – | ఖాళీ లేవు |
| రూ.50 గదులు | – | ఖాళీ లేవు |
| రూ.100 గదులు | – | ఖాళీ లేవు |
| రూ.500 గదులు | – | ఖాళీ లేవు |

రద్దీ కారణంగా జనవరి రెండో తేదీ వరకు ప్రత్యేక సేవలు రద్దు చేశారు.

## వాతావరణం

రానున్న 24 గంటల్లో ఢిల్లీ, వాయవ్య భారతదేశం, ఉత్తరప్రదేశ్, బిహార్, ఉత్తర మధ్యప్రదేశ్, ఉత్తర జార్ఖండ్, అస్సాంలలో దట్టమైన పొగమంచు ఆవరించి ఉంటుంది. అండమాన్, నికోబార్ దీవుల్లో మోస్తరు వర్షాలు, ఆంధ్రప్రదేశ్, ఒడిశా తీరప్రాంతాల్లో తేలికపాటి వర్షం కురిసే అవకాశం ఉంది. పశ్చిమ హరియాణా, ఉత్తర రాజస్తాన్‌లో చలిగాలులు వీచే అవకాశం ఉంది.

### వైఎస్ఆర్ జిల్లా వాతావరణం

గరిష్టం కనిష్టం

30.7°/17.5°

### జాతీయం

| నగరం | గరిష్ట | కనిష్ట |
|---|---|---|
| ఢిల్లీ | 23.9 | 06.4 |
| కోల్‌కతా | 27.2 | 15.3 |
| బెంగళూరు | 26.8 | 16.1 |
| ముంబై | 31.7 | 16.3 |
| చెన్నై | 30.5 | 22.4 |

### పట్టణ వాతావరణం

| పట్టణం/జిల్లా | గరిష్ట/కనిష్ట | పట్టణం/జిల్లా | గరిష్ట/కనిష్ట |
|---|---|---|---|
| ఒంగోలు | 33.7/20.9 | తాడేపల్లిగూడెం | 30.8/19.7 |
| గుంటూరు | 32.2/14.2 | కర్నూలు | 30.8/16.8 |
| ఖమ్మం | 31.8/11.0 | హైదరాబాద్ | 30.8/12.0 |
| చిత్తూరు | 31.5/18.5 | రంగారెడ్డి | 30.8/12.0 |
| తిరుపతి | 31.5/18.5 | కడప | 30.7/17.5 |
| విజయవాడ | 31.5/18.5 | విశాఖపట్నం | 30.6/21.8 |
| నెల్లూరు | 31.4/22.0 | నిజామాబాద్ | 30.5/13.9 |
| మెదక్ | 31.2/09.7 | ఆదిలాబాద్ | 30.4/05.7 |
| అనంతపురం | 31.1/16.2 | కాకినాడ | 30.0/19.4 |
| మహబూబ్‌నగర్ | 31.1/15.0 | వరంగల్ | 29.7/13.5 |
| కరీంనగర్ | 31.0/12.0 | నల్లగొండ | 29.1/13.6 |
| ఏలూరు | 30.8/19.7 | శ్రీకాకుళం | 27.9/15.5 |
| రాజమండ్రి | 30.8/19.7 | విజయనగరం | 27.9/15.5 |

## బుల్లితెర

www.sakshi.com

### SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 బతుకు చిత్రం
ఉ.10.30 జనపథం
ఉ.11.30 న్యూస్ ఫీచర్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
సా.06.00 రీజనల్ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజైన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే

### టీవీలో ఈరోజు సినిమాలు



**జెమిని మూవీస్**
ఉ.07.00 అమ్మోరు తల్లి
ఉ.09.30 ఉలవచారు బిర్యాని
మ.12.00 గ్యాంగ్ లీడర్
మ.03.00 చెప్పవే చిరుగాలి
రా.09.00 తుఫాన్




**మూవీస్ నౌ**
ఉ.09.45 మినియన్స్
ఉ.11.30 జురాసిక్ పార్క్
మ.01.30 ద జంగిల్ బుక్
మ.03.20 స్పెక్టర్
రా.09.00 ద రివెనెంట్




**హెచ్‌బీవో**
ఉ.06.00 ట్రేసర్స్
ఉ.07.27 స్టోర్క్స్
ఉ.10.53 సూసైడ్ స్క్వాడ్
సా.06.59 మీట్ ద ఫాకర్స్
రా.09.00 మ్యాన్ ఆఫ్ స్టీల్



**స్టార్ మూవీస్**
ఉ.06.32 జూమ్
ఉ.08.13 ద క్రూడ్స్
ఉ.11.36 డాక్టర్ స్ట్రేంజ్
మ.01.46 ఫైండింగ్ డోరీ
రా.09.00 ఫ్రోజెన్



**మా మూవీస్**
ఉ.07.00 ఆనంద్
ఉ.09.00 డాన్
మ.12.00 ఖుషి
సా.06.00 భలే భలే మగాడివోయ్
రా.09.00 మాస్



**జీ సినిమా**
ఉ.07.30 కొరియర్ బాయ్ కళ్యాణ్
మ.12.02 ఫిర్ హెరా ఫేరీ
మ.03.20 వివాహ్
రా.09.00 బాఘీ
రా.11.49 ఆర్య: ఏక్ దీవానా




# ప్రజలు సంతోషంగా జీవించాలి

**నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి**



**సాక్షి, కడప:** జిల్లా ప్రజలు 2018వ సంవత్సరంలో సుఖ సంతోషాలతో జీవించాలని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ఆకాంక్షించారు. జిల్లా ప్రజలకు, అధికారులకు, ఇతర అన్ని వర్గాలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2018 సంవత్సరంలోనైనా ప్రజల ఆకాంక్షలైన ప్రత్యేక హోదాతో పాటు జిల్లాలో ఉక్కు పరిశ్రమ నెలకొల్పడం లాంటివి నెరవేరాలని, తద్వారా వేలాది మంది ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించాలని ఆయన కోరుకున్నారు. అలాగే జిల్లా అన్నదాతలు నూతన సంవత్సరంలో ధన,ధాన్యాలతో కళకళలాడాలని ఆకాంక్షించారు.

# సీఎం పర్యటన వివరాలు ఇలా

**కడప సెవెన్‌రోడ్స్:** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈనెల 3న జిల్లా పర్యటనకు వస్తున్నట్లు అధికారికంగా ఖరారైంది. ఆ రోజు ఉదయం 10.30 గంటలకు గన్నవరం ఎయిర్‌పోర్టు నుంచి ప్రత్యేక ఎయిర్ క్రాఫ్ట్‌లో బయలుదేరి 11.10 గంటలకు కడప ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. 11.15 గంటలకు ఎయిర్‌పోర్టు నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి 11.40 గంటలకు లింగాల మండలం పార్నపల్లె గ్రామానికి చేరుకుంటారు. 11.50 గంటలకు అక్కడ హెలిప్యాడ్ నుంచి రోడ్డు మార్గాన బయలుదేరుతారు. గండికోటనుంచి చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు నీటిని పంపే లిఫ్ట్ ఇరిగేషన్‌ను ప్రారంభిస్తారు. పులివెందులలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సాయంత్రం 4.30 జరిగే జన్మభూమి–మా ఊరు కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొంటారు.




# ఏపీజీబీలో డిపాజిట్ సొమ్ము సురక్షితం

**కడప అగ్రికల్చర్:** ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకుల్లో ఖాతాదారులు దాచుకున్న డిపాజిట్ల సొమ్ములపై ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వారి సొమ్ములకు వంద శాతం గ్యారెంటీ ఇస్తున్నామని ఆ బ్యాంక్ చైర్మన్ ఎ. వెంకటరెడ్డి ప్రకటనలో తెలిపారు. ఎఫ్ఆర్‌డీఐ బిల్లు వల్ల డిపాజిట్ల ప్రయోజనాలకు రక్షణ మరింత పెరుగుతుందే తప్ప నష్టం వాటిల్లదని అన్నారు. ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు చాలా పటిష్టమైన ఆర్థిక శక్తి కలిగి ఉందని తెలిపారు. ఎఫ్ఆర్ఐడీ బిల్లు పాస్ అయితే డిపాజిట్ సొమ్ములకు భద్రత ఉండదని చెబుతున్న వదంతులన్నీ డిపాజిట్‌దారులు నమ్మవద్దని కోరారు.












## రెవెన్యూ కార్యాలయమా.. మజాకా

- చేనేత కార్మికుల ఆందోళనతో ఎమ్మెల్యే సమావేశం
- పాత్రికేయులకిచ్చిన స్థలాన్ని రద్దు చేసిన తహసీల్దార్ శిరీష



ఒంటిమిట్ట తహసీల్దార్ కార్యాలయం


**ఒంటిమిట్ట :** మండలంలోని మాధవరంలో నలుగురు పాత్రికేయులకు ఇంటి స్థలాలు మంజూరు చేశారని, ఆప్రాంతానికి చెందిన చేనేత కార్మికులు ఆందోళన చేశారు. ఈ విషయాన్ని ఫోన్‌లో రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. తమకు, తమ పిల్లలకు కేటాయించిన స్థలాన్ని ఇలా చేస్తే ఈనెల 4న నిర్వహించే జన్మభూమి గ్రామసభను బహిష్కరించి, దారిని దిగ్బంధనం చేస్తామని బాధితులు ఎమ్మెల్యేకు తెలిపారు. దీంతో ఒంటిమిట్టలో ఉన్న హరిత హోటల్‌లో ఎమ్మెల్యే ఆదివారం చేనేత కార్మికులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజంపేట ఆర్డీఓ వీరబ్రహ్మాన్ని మందలించారు. ఈ సందర్భంగా ఇదంతా బదిలీ అయిన తహసీల్దార్ శ్రీనివాసులరెడ్డి అతనికి సన్నిహితుడైన చిరు ఉద్యోగికి, పాత్రికేయులకు 36 సెంట్ల స్థలాన్ని మంజూరు చేశారని మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నామాల వెంకటయ్య, చింతగింజల సుబ్రమణ్యం, నామాల వెంకటసుబ్బయ్య ఆరోపణలు చేశారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే నలుగురు పాత్రికేయులకు మంజూరు చేసిన 36 సెంట్ల స్థలాన్ని రద్దు చేయమని తహసీల్దార్ శిరీషకు చెప్పగా, ఆమె క్యాన్సిల్ చేశారు.

# అవకతవకలకు కాస్‌తో చెక్


- ఐసీడీఎస్‌లో అక్రమాలకు అడ్డుకట్ట
- అంగన్‌వాడీ వర్కర్లకు మొబైల్ ఫోన్ల పంపిణీ
- జీపీఆర్ఎస్ విధానంతో పర్యవేక్షణ
- ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను అందుబాటులోకి తెచ్చిన ప్రభుత్వం
- జిల్లాలో 3,621 అంగన్‌వాడీ కేంద్రాలపై కాస్ పర్యవేక్షణ

**కడప కోటిరెడ్డి సర్కిల్ :**

అంగన్‌వాడీ కేంద్రాల్లో చోటుచేసుకుంటున్న అక్రమాలకు చెక్ పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందుకోసం కామన్ అప్లికేషన్ సాఫ్ట్‌వేర్ (కాస్) అనే యాప్‌ను రూపొందించింది. అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహార పంపిణీలో అవకతవకలు చోటుచేసుకోవడం. అంతే కాకుండా సమయపాలనపై, నాణ్యత లేనివి పంపిణీ చేస్తున్నారని ఫిర్యాదులు అందుతున్న నేపథ్యంలో వాటికి అడ్డుకట్ట వేసేందుకు యాప్‌ను ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చింది. జిల్లాలో 3,621 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. వాటిల్లో 3,206 మంది కార్యకర్తలు పనిచేస్తున్నారు. అలాగే జిల్లా వ్యాప్తంగా 24,8716 మంది చిన్నారులు, గర్భిణులు, బాలింతలు ఉన్నారు. వీరికి ప్రభుత్వం కోడిగుడ్లు, పాలతో కూడిన పౌష్టికాహారాన్ని అందిస్తోంది. పిల్లలకు బాలామృతాన్ని పంపిణీ చేస్తున్నారు. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు పెడతోంది. అయితే ఈ పౌష్టికాహార పంపిణీలో అవకతవకలు చోటుచేసుకుంటుండడంతో ఆ కేంద్రాలకు సాంకేతిక పరిజ్ఞానంతో పర్యవేక్షించేందుకు చర్యలు చేపడుతోంది.




నూతన సాఫ్ట్‌వేర్




యాప్‌లోని వివిధ అంశాలు

### కాస్‌తో పర్యవేక్షణ

- అంగన్‌వాడీ కేంద్రాలకు మొబైల్ ఫోన్ ఇచ్చి వన్‌టైమ్ పాస్‌వర్డ్ ఇస్తున్నారు. కార్యకర్తలు ఆయా కేంద్రాల్లో లబ్ధిదారుల వివరాలను సాఫ్ట్‌వేర్‌లో పొందుపరచాలి.
- కార్యకర్తలు వారి సెంటర్‌లోని వివరాలను ఫొటోలతో సహా ప్రతిరోజు సాఫ్ట్‌వేర్‌లో అప్‌లోడ్ చేయాలి.
- అంగన్‌వాడీ కేంద్రాలు ఎన్ని గంటలకు తలుపులు తెరుస్తున్నారో ఫొటోతోసహా అప్‌లోడ్ చేయాలి. లేకుంటే జీపీఆర్ఎస్ విధానంతో వారు ఉండే లొకేషన్‌ను కనిపెట్టే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.
- అంతేకాకుండా కార్యకర్తలు విధులు సక్రమంగా నిర్వర్తిస్తున్నారా.. వారి పనితీరు, హాజరు తదితర విషయాలపై కూడా పర్యవేక్షణ ఉంటుంది.

### కార్యకర్తలకు సెల్‌ఫోన్లు పంపిణీ

జిల్లాలో ఉన్న 3,206 మంది అంగన్‌వాడీ కార్యకర్తలకు మొబైల్ ఫోన్లను పంపిణీ చేశారు. కాస్ అమలు చేసేందుకు కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమాలను కూడా నిర్వహించారు. జిల్లాలో పూర్తి స్థాయిలో కాస్ విధానాన్ని అమలు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

### రికార్డుల భారం తగ్గనుంది

అంగన్‌వాడీ కార్యకర్తలు గతంలో 11 రికార్డులు నిర్వహించేవారు. వీటితోపాటు ఐదు అదనపు రికార్డులను కూడా నిర్వహించాల్సి ఉండేది. వీటికి అనుగుణంగా ప్రభుత్వం కాగిత రహితంగా తీసుకు వచ్చే విధంగా చర్యలు చేపట్టింది. ఆన్‌లైన్ విధానం ద్వారా హాజరును ఎప్పటికప్పుడు నమోదు చేస్తారు. వీటిని ఆయా సీడీపీఓల పరిధిలో సూపర్‌వైజర్లు పర్యవేక్షించాల్సి ఉంటుంది.

## జిల్లా వ్యాప్తంగా ఫ్యాక్షనిస్టులకు గ్రీటింగ్ కార్డుల పంపిణీ

**కడప అర్బన్ :** జిల్లాలోని జమ్మలమడుగు, పులివెందుల, కడప, ప్రొద్దుటూరు, రాజంపేట, మైదుకూరు పోలీసు సబ్‌డివిజన్ల పరిధిలోని ఫ్యాక్షనిస్టులకు జిల్లా ఎస్పీ బాబూజీ అట్టాడ ఆయా సబ్ డివిజన్ పోలీసు అధికారుల ద్వారా సందేశాత్మక గ్రీటింగ్ కార్డులు పంపిణీ చేశారు.
- జమ్మలమడుగు సబ్ డివిజన్‌లోని 30 ఫ్యాక్షన్ గ్రామాలకు చెందిన 500 మంది ఫ్యాక్షనిస్టులకు, పులివెందుల సబ్ డివిజన్‌లోని 11 గ్రామాలకు చెందిన 300 మంది, కడప సబ్ డివిజన్‌లోని 8 గ్రామాలకు చెందిన 260 మందికి, రాజంపేటకు సబ్ డివిజన్‌కు చెందిన 4 గ్రామాలకు చెందిన 40 మందికి, ప్రొద్దుటూరు సబ్‌డివిజన్‌లోని 14 గ్రామాలకు చెందిన 200 మందికి, మైదుకూరు సబ్ డివిజన్‌లోని గ్రామాలకు చెందిన 170 ఫ్యాక్షనిస్టులకు ఎస్పీ బాబూజీ అట్టాడ పంపిన సందేశాన్ని గ్రీటింగ్ కార్డుల ద్వారా పోలీసు అధికారులు అందజేశారు.

## పరిహారం తక్షణమే విడుదల చేయాలని ధర్నా




రిజర్వాయర్ వద్ద ధర్నా చేస్తున్న ముంపువాసులు, వడ్డెర విద్యావంతుల వేదిక సభ్యులు

**ముంపువాసులకు వడ్డెర విద్యావంతుల వేదిక మద్దతు**

**రాయచోటి రూరల్ :** చిన్నమండెం మండలంలోని శ్రీనివాసపురం వద్ద ఉన్న మండిపల్లి నాగిరెడ్డి రిజర్వాయర్ నిర్వాసితులకు ప్రభుత్వం ఇవ్వాల్సిన ఇళ్ల నిర్మాణ పరిహారాన్ని తక్షణమే మంజూరు చేయాలని ముంపువాసులతో కలిసి, వడ్డెర విద్యావంతుల వేదిక సభ్యులు రిజర్వాయర్ వద్ద ఆదివారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వడ్డెర విద్యావంతుల వేదిక కో–కన్వీనర్ జీవానందం మాట్లాడుతూ రిజర్వాయర్‌లో కొత్తవట్టంవారిపల్లెలోని 50 కుటుంబాలకు రూ.6కోట్ల నిధులు ఇళ్ల నిర్మాణ పరిహారం కింద, ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాల్సి ఉందన్నారు. ప్రాజెక్టు కిందనే ఉన్న 60 కుటుంబాలు ఉన్న పాత వట్టంవారిపల్లెలో కేవలం 6 కుటుంబాలకు మాత్రమే పరిహారం ఇచ్చి, మిగిలిన కుటుంబాలకు అయిదేళ్లు అవుతున్నా ఇంత వరకు పరిహారం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త జీఓ ప్రకారం నిర్వాసితులకు ప్రతి కుటుంబానికి రూ.6లక్షల ప్రకారం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. వడ్డెర విద్యావంతుల చిన్నమండెం అధ్యక్షుడు చెల్లా రెడ్డెయ్య మాట్లాడుతూ రిజర్వాయర్ 2011లో నిర్మాణం మొదలైనప్పటి నుంచి స్థానికంగా ఉన్న పాత వట్టవారిపల్లె, కొత్తవట్టంవాండ్లపల్లె, బండకాడ కురవపల్లె వాసులు, వారి ఆస్తులు, ఇల్లు త్యాగం చేసినప్పటికీ ప్రభుత్వం సరైన సౌకర్యాలు కల్పించడంలో విఫలమైందని విమర్శించారు. కార్యక్రమంలో శ్రీనివాసులు, వెంకట్రమణ, రమేష్, లక్ష్మయ్య, శ్రీరాములు, సంజీవ, అమరనాథరెడ్డి, ముంపువాసులు పాల్గొన్నారు.

## ఆదర్శవంతంగా పెద్దదర్గా కార్యక్రమాలు



రక్తదానం చేస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి గోకవరపు శ్రీనివాస్

**కడప కల్చరల్ :** కడప పెద్దదర్గా దేశంలోనే విశిష్టమైనదని, జిల్లాకు గర్వకారణమైనదని, ఇక్కడ నిర్వహిస్తున్న కార్యక్రమాలు అందరికీ ఆదర్శవంతంగా ఉన్నాయని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గోకవరపు శ్రీనివాస్ అన్నారు. పెద్దదర్గా గురువులు హజరత్ అమీన్‌పీర్ సాహెబ్ జయంతిని పురస్కరించుకుని ఆదివారం దర్గా సమీపంలోని నజ్‌ముల్ అమీన్ ఇంగ్లీషు మీడియం హైస్కూలులో అమీనియా బ్లడ్ హెల్ప్‌లైన్ పేరిట రక్తదాన సంస్థను ఆయన ప్రారంభించి మాట్లాడారు. దర్గా నిర్వహణ కూడా ఆదర్శవంతంగా సాగుతోందని, దేశంలో అత్యంత గౌరవనీయమైన ధార్మిక సంస్థల్లో ఈ దర్గా 10వ స్థానంలో ఉందన్నారు. రక్తదానమంటే ప్రేమాభిమానాలు పంచుకోవడమేనని వివరించారు. మాజీమంత్రి సి.రామచంద్రయ్య మాట్లాడుతూ తనకు పెద్దదర్గాతో బాల్యం నుంచి అనుబంధం ఉందని, ముగ్గురు పీఠాధిపతులతో పరిచయం ఉందని తెలిపారు. మత సామరస్యానికి మారుపేరుగా నిలుస్తూ కులమతాలకు అతీతంగా ప్రజలందరికీ సేవలు అందించేందుకు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఇండియన్ రెడ్‌క్రాస్ అసోసియేషన్ ఛైర్మన్ అలపర్తి పిచ్చయ్యచౌదరి మాట్లాడారు. దర్గా కమిటీ కార్యదర్శి, అమీనియా బ్లడ్ హెల్ప్‌లైన్ ఛైర్మన్ నయీమ్ కార్యక్రమ ప్రాముఖ్యతను వివరించారు.

### విశేష ఆదరణ

అనంతరం జిల్లా జడ్జి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి స్థానిక యువత నుంచి విశేష స్పందన లభించింది. వంద మందికిపైగా యువకులు రక్తదానం చేశారు.రెడ్‌క్రాస్ వైద్యులు రమేష్‌బాబు, న్యాయవాది తోట సుబ్రమణ్యం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఖాదర్‌బాషా, దర్గా మేనేజర్ మహమ్మద్ అలీ, దర్గా, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్నారులు చిందేశారు



**కడప కల్చరల్ :** నూతన సంవత్సరాన్ని స్వాగతిస్తూ ఆదివారం కడప శిల్పారామంలో చిన్నారులు చిందేసి కనులవిందు చేశారు. స్థానిక కుమార్ డ్యాన్స్ అకాడమికి చెందిన బాలలు నూతన సంవత్సరం వేడుకలు రెట్టింపయ్యేలా ఆటపాటలతో సందర్శకులను ఆనందింపజేశారు. హుషారుగొలిపే వారి నృత్యాలకు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించింది. శిల్పారామం ఏఓ కె.ఖాదర్‌వలీ కార్యక్రమాలను పర్యవేక్షించారు.

## ఆకట్టుకున్న జబర్దస్త్ టీం

**ప్రొద్దుటూరు కల్చరల్ :** స్థానిక రాయల్ కౌంటీ రిసార్ట్స్‌లో ఆదివారం రాత్రి రాయల్‌బాష్ నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను ప్రతి ఏడాదిలాగే ఇప్పుడు కూడా అట్టహాసంగా ఏర్పాటు చేశారు. సినీ హాస్యనటుడు తాగుబోతు రమేష్, జబర్దస్త్ టీం వేణు, ధనరాజ్, రేడియో జాకీలు కాజల్, చైతు తమ హాస్యంతో ప్రేక్షకులను అలరించారు. కిరాక్ కబడ్డీ మహిళా ఆర్టిస్టులు, సినీ సింగర్లు, డీ డాన్స్ ప్రోగ్రాం కొరియోగ్రాఫర్ శ్రీను టీం చేసిన నృత్యాలు యువతను ఉర్రూత లూగించాయి. నేపాల్‌కు చెందిన కళాకారులు అబ్బురపరిచే విన్యాసాలు చేశారు. నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ కేక్ కట్ చేసి అందరికి పంచారు. ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకున్నారు. కార్యక్రమంలో రాయల్ కౌంటీ రిసార్ట్స్ ఎండీ జంపాల మధుసూదనరెడ్డి, డైరెక్టర్లు పగిడి రఘునాథరెడ్డి, రాకేష్‌రెడ్డి, ఆపరేషన్స్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ మోహన్ మలావత్, మార్కెటింగ్ చీఫ్ పాతకోట రాఘవరెడ్డి, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.



కళాకారుల నృత్య ప్రదర్శన







రైల్వేగేటు వద్ద రాస్తారోకో చేస్తున్న సీపీఎం నాయకులు



# విజయవాడకు రోజూ రైలు నడపాలి

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక జమ్మలమడుగు రోడ్డు లోని రైల్వేగేటు వద్ద తిరుపతి నుంచి ప్రొద్దుటూరు మీదుగా రోజూ విజయవాడకు రైలు నడపాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో ఆదివారం రాస్తా రోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ పట్టణ కార్యదర్శి సత్య నారాయణ మాట్లాడుతూ ప్రొద్దుటూరు పట్టణం వాణిజ్య పరంగా ఎంతో అభివృద్ధి చెందిందని, రోజూ విజయవాడకు ఎంతో మంది వెళుతున్నారని చెప్పారు. వారంలో 3 రోజులు మాత్రమే నడుస్తోందన్నారు. అలాగే తిరుపతికి వెళ్లాలంటే ఎర్రగుంట్లకు, విజయవాడకు వెళ్లాలంటే ఎర్రగుంట్ల, నంద్యాలకు వెళ్లి రైలు ఎక్కాల్సి వస్తోందని చెప్పారు. విజయవాడకు రోజూ రైలు నడపాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు బాలరాజు, మహబూబ్‌వలి, పక్కీరయ్య, ఆటో యూనియన్ నాయకులు శ్రీను, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు ఉచిత శిక్షణ

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక గంగమ్మ దేవాలయం వీధిలోని సాయి వాసవి బ్యూటీ పార్లర్‌లో మహిళలకు మెహందీ, వెల్‌కాం డెకరేషన్, మెకప్‌లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు నిర్వాహకురాలు తల్లం విజయ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 5 నుంచి 20 వరకు శిక్షణ ఇస్తామని, ఆసక్తి గల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు సెల్ నంబర్ 94909 79355ను సంప్రదించాలని కోరారు.



















## కొండంత ఓదార్పు



పెద్దమ్మకు ధైర్యం చెబుతున్న జగన్

## పెద్ద దిక్కు నువ్వే



అవ్వ సమస్యను ఆలకిస్తూ..

## సంతోషాల సెల్ఫీ



జగనన్నతో సెల్ఫీ

## అన్న దీవెన



చిన్నారికి నామకరణం చేసి..
చెల్లెమ్మను ఆశీర్వదిస్తూ..

Praja Sankalpa Yaatra



# నవ సంకల్పం



నోటమాటరాని రైతులు
'పట్టు' తప్పుతున్న అన్నదాతలు
అప్పుల కుంపటిలో అక్కాచెల్లెమ్మలు
వైద్యానికి దూరమవుతున్న బడుగు జీవులు
పింఛన్ కోసం ఎదురు చూస్తున్న అవ్వాతాతలు..
కరువు నేలపై కంటికి కన్పించే దృశ్యాలు.

కొత్త ఏడాది సరికొత్తగా ఉండాలని..
సమస్యలన్నీ సమసిపోవాలని..
కర్షకుల కష్టాలు తొలగిపోవాలని..
రాజన్న కలలు నెరవేరాలని..
నవ సంకల్పంతో అడుగులేస్తున్న జగనన్నకు జనం బ్రహ్మరథం పట్టారు. ప్రజా సంకల్పయాత్రలో భాగంగా మూడో రోజు ఆదివారం జననేతకు తంబళ్లపల్లె నీరాజనం పలికింది.



అన్నయ్య దీవెన : చెల్లెమ్మలను ఆప్యాయంగా పలకరిస్తున్న జగనన్న

## చిట్టి తల్లికి నామకరణం



చిన్నారికి విజయమ్మ అని నామక
వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి



సంఘ మిత్రల సమస్యలు వింటూ..

## కొండంత ఆసరా..



అవ్వా.. మీ వెంటే ఉంటా..

## జ'గ'నానందం



జగన్‌ను చూసేందుకు మేడలెక్కిన అభిమానులు








**ఆరోగ్యంపై ఆరా**



కన్నీళ్లు తుడుస్తూ..

**భవిష్యత్‌కు భరోసా**



రాజన్న బిడ్డను చూసి ఆనందం

**ఆప్యాయతకు అండ**



కష్టాలు వింటూ ..

**విరిసి..మురిసి**

పూల బాటలో పాదయాత్ర





...రణం చేస్తున్న



అన్నయ్యతో చెల్లెమ్మలు



**నిఘా నీడ :** ద్రోన్ కెమెరాలతో పరిశీలన



**మహా నివాళి:** వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి నివాళులు అర్పించేందుకు వెళుతున్న జగన్‌మోహన్ రెడ్డి





## ఓటేయలేదని..



'అయ్యా.. రెండేళ్ల క్రితం నాకు యాక్సిడెంట్ అయ్యి కాలు విరిగింది. ఆస్పత్రికి వెళితే కాలు తీసేసినారు. తిండి కూడా లేకుండా అల్లాడతా ఉండా. పింఛన్ కోసం రెండుసార్లు జన్మభూమిలో కాగితాలిచ్చినా. ఓసారి పేరు కూడా వచ్చింది. కానీ నేను టీడీపీ వాడిని కాదని పింఛన్ ఆపేసినారు' అంటూ తంబళ్లపల్లెలోని రేణిమాకులపల్లెకు చెందిన జబ్బార్ వాపోయాడు. మీరే న్యాయం చేయాలంటూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని అభ్యర్థించాడు. రేణిమాకులపల్లెకు చెందిన 48 ఏళ్ల మహబూబ్‌బాషా మాట్లాడుతూ తనకు పుట్టిన కొన్నాళ్లకే రెండు కాళ్లూ పనిచేయడం మానేశాయని, పింఛన్ ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నట్లు వాపోయాడు. – చిత్తూరు అర్బన్

## 'పట్టు'తప్పుతున్నాం!



'పక్కనున్న కర్ణాటక రాష్ట్రంలో పట్టు రైతులకు గవర్నమెంటు మంచి ఇన్‌సెంటివ్ ఇస్తా ఉండాది. మన ప్రభుత్వం ఏమీ పట్టించుకోవడం లేదు. రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. ఏటా ఆరు పంటలు వేస్తా ఉండాం. ఎప్పుడూ రైతు అడిగిన ధర ఇవ్వలేదు. పట్టు గూళ్లు అమ్మితే.. కష్టం కూడా దక్కేదిలేదు. మీరు పెద్ద మనసు చేసుకుని పట్టుగూళ్లకు రూ.వంద ఇన్‌సెంటివ్ ఇస్తే మాబోటి రైతులకు ఎంతో మేలు జరుగుతుంది..' అంటూ ప్రతిపక్ష నేత జగన్‌మోహన్‌రెడ్డిని మదనపల్లె కోళ్ల బైలుకు చెందిన అక్కుల్‌రెడ్డి కోరారు. – చిత్తూరు అర్బన్

## ప్రశ్నిస్తే అరెస్టులు



'అన్నా.. 18 ఏళ్లుగా వెలుగు పథకంలో పనిచేస్తున్నాం. ఇప్పుడు సంఘమిత్రలుగా ఉన్నాం. ప్రభుత్వం చేపట్టే ప్రతి ఒక్క పనినీ ప్రజల్లోకి తీసుకెళ్తున్నాం. ప్రతి పల్లెకూ తిరుగుతున్నాం. కానీ మాకిచ్చేది నెలకు రూ.1,250లే. అది కూడా గ్రామ సంఘం నుంచి తీసుకోమంటా ఉండారు. కనీసం ఉద్యోగ భద్రత లేదు. దానిక్కూడా బాధ లేదు. మమ్మల్ని మనుషులుగా గుర్తిస్తేచాలు. మా డిమాండ్లపై ప్రభుత్వాన్ని నిలదీద్దీమన్నా.. ధర్నా చేద్దామనుకున్నా వెంటనే అరెస్టు చేసేస్తా ఉండారు. ఇదేం పద్ధతన్నా' అంటూ తంబళ్లపల్లె మండలం ఎర్రసానిపల్లెకు చెందిన మహిళలు ప్రతిపక్ష నేత జగన్‌మోహన్‌రెడ్డికి విన్నవించారు. సంఘమిత్ర వ్యవస్థను పటిష్టం చేయాలని, నెలకు రూ.15 వేల వేతనం ఇవ్వాలని కోరారు. – చిత్తూరు అర్బన్

## బాబు మోసం



'డ్వాక్రా రుణాల మాఫీ పేరిట సీఎం చంద్రబాబు మహిళా లోకాన్ని మోసం చేశారు. ఇప్పుడు పసుపు కుంకుమ పేరుతో మూడు వేల రూపాయలిచ్చి, అదికూడా అకౌంట్లో నుంచి డ్రా చేసుకోకూడదని ఆంక్షలు పెట్టారు. పావలా వడ్డీ కూడా రద్దు చేయలేదు. వాటిపై రూ.1.5 పైసలు వడ్డీ కడుతున్నాం' అంటూ జల్లావారిపల్లెకు చెందిన గణేష్ మహిళా సంఘ సభ్యురాలు సరస్వతమ్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. పాదయాత్రలో పాల్గొన్న మహిళలు జగన్‌మోహన్ రెడ్డికి కష్టాలు తెలియజేశారు. – తంబళ్లపల్లె



# అవయవదానంపై అవగాహన కల్పించాలి

**ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి**

ప్రొద్దుటూరు కల్చరల్ : అవయవదానంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి పేర్కొన్నారు. స్థానిక కొవ్వూరు గ్యారేజ్ సమీపంలో ఆదివారం డాడీ హోం, రాజా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవయవదాన సమాచార కేంద్రం, మహిళల హెల్త్‌క్లబ్, పూజా ఒలంపిక్ కిడ్స్ స్కూల్ భవన నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ అవయవాలు దానం చేసే ప్రక్రియపై దేశంలో అవగాహన రాహిత్యం ఎక్కువగా ఉందన్నారు. ఇతర దేశాల్లో మనుషులు మరణించిన తర్వాత 72 శాతం మంది అవయవదానానికి ముందుకు వస్తున్నారన్నారు. మన దేశంలో 0.01 శాతం మాత్రమే ఉందన్నారు. తాను, తన సతీమణి ఇద్దరం మరణానంతరం అవయవదానం చేసేందుకు హామీ పత్రం ఇచ్చామన్నారు. అవయవదాన కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్న రాజారెడ్డికి అభినందనలు తెలిపారు.

**అవయవ దానంతో పునర్జన్మ**

డాడీ హోం వ్యవస్థాపకుడు రాజారెడ్డి మాట్లాడుతూ అవయవ దానంతో పునర్జన్మ పొందినట్లేనని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎక్కడా అవయవ దానంపై సమాచారం లేకపోవడంతో తాము సమాచార కేంద్రం ఏర్పాటుకు ముందుకు వచ్చామన్నారు. అవయవదాన సమాచార కేంద్రానికి కొవ్వూరు రమేష్‌రెడ్డి లక్ష రూపాయలను విరాళం ప్రకటించడం అభినందనీయమన్నారు. తండ్రిని కోల్పోయి చిన్నతనంలోనే డాడీ హోంలో చేరిన లక్ష్మీప్రసన్న చదువులో అత్యంత ప్రతిభ కనపరచి మెడిసిన్ చదువు కోసం జర్మనీకి వెళుతోందని తెలిపారు. ఈమెతోపాటు ఉన్నత విద్య కోసం విదేశాలకు వెళ్లే విద్యార్థులను సత్కరించి అభినందించారు. మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి అవయవదాన పత్రాలపై సంతకం చేశారు. ఈ సందర్భంగా అవయవ దానంపై ప్రజలను చైతన్యపరుస్తున్న రమేష్‌రెడ్డిని సన్మానించారు. కార్యక్రమంలో స్విజర్లాండ్‌కు చెందిన రోజ్‌మారియ, శతావధాని నరాల రామారెడ్డి, సంస్కృతి స్వచ్ఛంద సేవాసంస్థ కార్యదర్శి ఒంటేరు శ్రీనివాసులరెడ్డి, సీపీ సాధు గోపాలకృష్ణ పాల్గొన్నారు.



అవయవదానం చేస్తానని హామీ పత్రంపై సంతకం చేస్తున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

## చేనేతలకు పింఛన్ల మంజూరు

ప్రొద్దుటూరు కల్చరల్ : పట్టణంలోని చేనేత కార్మికులకు 227 పింఛన్లు మంజూరు అయినట్లు 31వ వార్డు కౌన్సిలర్, పద్మశాలీయ సంఘం పట్టణాధ్యక్షుడు మార్కాపురం గణేష్‌బాబు తెలిపారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడారు. కౌన్సిల్ సమావేశంలో తనపై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పట్టణంలోని వేలాది మంది చేనేత కార్మికులకు పింఛన్లు మంజూరు చేస్తోందన్నారు. వీటిలో అక్రమాలు జరుగుతున్నాయని, అర్హులకు అందడం లేదని ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చామని చెప్పారు. 40 వార్డులకు సంబంధించి ఎంతో మంది దరఖాస్తులు చేసుకున్నారని తెలిపారు. వీరిలో అనర్హులు ఉన్నట్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో విచారణ చేశారని తెలిపారు. జన్మభూమి కమిటీల ద్వారా 77తోపాటు మరో 150 పింఛన్లు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. సమావేశంలో పద్మశాలీయులు లక్ష్మణ్‌కుమార్, రంగనాయకులు, రాజారాం, రాముడు, సూరి తదితరులు పాల్గొన్నారు.

# గోరంతలను కొండంతలుగా చెప్పడమే ‘అతిశయోక్తి’



**గంగనపల్లె వెంకటరమణ**
స్కూల్ అసిస్టెంట్ (తెలుగు),
జెడ్పీహెచ్ఎస్, పి.వి.జి. పల్లె,
పుల్లంపేట, వైఎస్ఆర్ కడప జిల్లా




## అమరావతి

**సామర్థ్యం: 3. భాషాంశాలు (పదజాలం)**

♦ **కింది పదాలకు అర్థాలు రాసి, వాటిని సొంత వాక్యాల్లో ప్రయోగించండి.**

1. దగ్గర = చేరువలో, సమీపంలో
రాజంపేట పట్టణానికి దగ్గరలో అన్నమాచార్యుల జన్మస్థలం తాళ్లపాక గ్రామం ఉంది.
2. జగజ్జేగీయమానం = ప్రపంచంచే కీర్తింపబడటం
చరిత్రలో అలెగ్జాండర్ జగజ్జేగీయమానంగా వెలుగొందాడు.
3. వైభవోపేతం = వైభవంతో కూడి ఉండటం
జనక మహారాజు తన కుమార్తె సీత వివాహాన్ని వైభవోపేతంగా జరిపించాడు.
4. పునీతం = పవిత్రం
తథాగతుని పాదస్పర్శతో అమరారామం పునీతమైందని బౌద్ధుల విశ్వాసం.
5. ముగ్ధులు = ఆనంద పరవశులు
హరిక అద్భుత నృత్య ప్రదర్శనను చూసిన ప్రేక్షకులు ముగ్ధులయ్యారు.

♦ **కింది పదాలకు పర్యాయ పదాలు రాసి, వాటితో సొంత వాక్యాలు రాయండి.**

1. కీర్తి = యశస్సు, ఖ్యాతి
మన ఆంధ్రప్రదేశ్ కీర్తి పతాకం విశ్వవీధుల్లో రెపరెపలాడాలి.
ఎంతోమంది ఖ్యాతి గడించినవారు ఆంధ్రప్రదేశ్ యశస్సును పెంచారు.
2. కానుక = చందా, కానిక
నేను వినాయక చవితి ఉత్సవాలకు చందా ఇచ్చాను. అలా కానిక ఇవ్వడం నాకెంతో సంతోషాన్నిచ్చింది.
3. గ్రంథం = పుస్తకం, పొత్తం
పుస్తకాలను పువ్వుల్లాగ చూసుకోవాలి. పొత్తములను మురికి చేయరాదు.
4. రాజు = ప్రభువు, నరపతి
విజయనగర ప్రభువు శ్రీకృష్ణదేవరాయలు. ఆ నరపతి కొలువులో అష్టదిగ్గజ కవులు ఉండేవారు.
5. పురం = నగరం, పట్టణం
మేము కడప నగరంలో నివసిస్తున్నాం. మా పట్టణమంటే మాకెంతో ఇష్టం.
6. సందేహం = అనుమానం, సందిగ్ధం
విద్యార్థులకు చదివేటప్పుడు అనుమానాలు వస్తాయి. ఆ సందిగ్ధాలను ఉపాధ్యాయుల ద్వారా నివృత్తి చేసుకోవాలి.

### వ్యాకరణాంశాలు

♦ **కింది పదాలను విడదీసి, సంధి పేరు రాయండి.**

1. భయపడు = భయము + పడు –పడ్వాదుల సంధి
2. సందేహపడు = సందేహము + పడు –పడ్వాదుల సంధి
3. ఆనందపడు = ఆనందము + పడు –పడ్వాదుల సంధి
4. సన్నుతి = సత్ + నుతి –అనునాసిక సంధి
5. భంగపడు = భంగము + పడు –పడ్వాదుల సంధి

♦ **కింది ప్రత్యక్ష వాక్యాలను పరోక్ష కథనంలోకి మార్చి రాయండి.**

1. ‘నేను నేటి సినిమాలను చూడలేకపోతున్నాను’ అని అమ్మతో అన్నాను.
జ. తాను నేటి సినిమాలను చూడలేకపోతున్నానని అమ్మతో అన్నాడు.
2. ‘నీకివ్వాల్సింది ఏమీలేదు’ అని నాతో అతడన్నాడు.
జ. నాకివ్వాల్సింది ఏమీ లేదని నాతో అతడన్నాడు.

♦ **కింది వాక్యాలను ప్రత్యక్ష కథనంలోకి మార్చి రాయండి.**

1. సుందరకాండ చదవాలని తనకు ఉపాధ్యాయుడు చెప్పాడు.
జ. ‘సుందరకాండ చదువు’ అని నాకు ఉపాధ్యాయుడు చెప్పాడు.
2. వాళ్ళమ్మ చెప్పింది భానుప్రకాశ్ ఊరికెళ్లాడని.
జ. ‘భానుప్రకాశ్ ఊరికెళ్లాడు’ అని వాళ్లమ్మ చెప్పింది.
3. ప్రజ్ఞ పద్యాలు బాగా పాడిందని అందరూ అనుకుంటున్నారు.
జ. ‘ప్రజ్ఞ పద్యాలు బాగా పాడింది’ అని అందరనుకుంటున్నారు.

♦ **కింది వాక్యాలలోని అలంకారాలను గుర్తించండి. లక్షణాలను రాయండి.**

1. వాడు తాటిచెట్టంత పొడవు ఉన్నాడు.
2. దేవాలయ గోపురాలు ఆకాశానికంటుతున్నాయి.
3. రంగయ్య పొలంలో బంగారం పండింది.

జ: పై మూడు వాక్యాల్లో అతిశయోక్తి అలంకారం ఉంది.
**లక్షణం:** విషయాన్ని ఉన్నదాని కంటె ఎక్కువచేసి చెప్పడాన్ని అతిశయోక్తి అంటారు లేదా గోరంతలను కొండంతలుగా చేసి చెప్పడాన్ని అతిశయోక్తి అలంకారం అంటారు.

♦ **కింది పద్యంలోని అలంకారాన్ని గుర్తించండి. లక్షణ సమన్వయం చేయండి.**

**కందం:** చుక్కలు తలపూవులుగా
అక్కజముగ మేను పెంచి యంబర వీధిన్
వెక్కసమై చూపట్టిన
అక్కోమలి ముదము నొందె ఆత్మస్థితిలోన్

జ. పద్యంలో అతిశయోక్తి అలంకారం ఉంది.
**లక్షణం:** గోరంతలను కొండంతలుగా చేసి చెప్పడాన్ని అతిశయోక్తి అలంకారం అంటారు.
**సమన్వయం:** హనుమంతుడు తన శరీరాన్ని పెంచాడు. అప్పుడు ఆకాశంలోని నక్షత్రాలు హనుమంతుని తలలో పూవులుగా కనబడ్డాయని చెప్పడం జరిగింది. ఎంత ఎత్తుకెదిగినా ఆకాశంలోని నక్షత్రాలు తల పూవులుగా ఉండడం అనేది జరగదు. కాబట్టి ఇది అతిశయోక్తి అలంకారం అవుతుంది.

## మాతృభావన

**ప్రకృతి పదాలు – వికృతి పదాలు**

| | |
|---|---|
| 1. రాజ్ఞి – రాణి | 2. ఆజ్ఞ – ఆన |
| 3. ఛాయ – చాయ | 4. రత్నము – రతనము |
| 5. భక్తి – బత్తి | 6. గౌరవము – గారవము |
| 7. బ్రహ్మ – బమ్మ / బొమ్మ | 8. పుణ్యము – పున్నెము |
| 9. జ్యోతి – జోతి | 10. రాశి – రాసి |
| 11. గృహము – గీము | 12. దోషము – దోసము |
| 13. అంబ– అమ్మ | 14. భాగ్యము – బాగ్గెము |

**వ్యుత్పత్త్యర్థాలు**

| వ్యుత్పత్తి పదం | వ్యుత్పత్తి | అర్థం |
|---|---|---|
| 1. శివుడు | సాధువుల హృదయంలో శయనించి ఉండేవాడు, మంగళప్రదుడు | ఈశ్వరుడు |
| 2. పతివ్రత | పతిని సేవించడమే వ్రతంగా కలిగినది | సాధ్వి |
| 3. పురంధ్రి | గృహమును ధరించునది | ఇల్లాలు |
| 4. అంగన | శ్రేష్ఠమైన అవయవాలు కలది | స్త్రీ |

**నానార్థాలు**

1. వాసము = ఇల్లు, వస్త్రం
2. సూత్రము = దారం, వ్యాకరణ సూత్రం, నియమం
3. చరణము = పాదం, పద్యపాదం, వేదభాగం, కిరణం
4. హరి = కోతి, ఇంద్రుడు, విష్ణువు
5. రత్నము = మణి, శ్రేష్ఠము, సూదంటు రాయి

♦ **కింది పద్య పాదాల్లోని అలంకారాన్ని గుర్తించండి. దాని లక్షణం రాయండి.**

‘అనుచున్ జేవుఖు మీఖు కన్నుఁగవతో, నాస్పందతోష్ఠంబుతో ఘన హుంకారముతో నటద్భ్రుకుటితో గర్జిల్లు నా భోన్సలేశున్ జూడన్ ...’
**అలంకారం:** స్వభావోక్తి
**లక్షణం:** జాతి, గుణ, క్రియాదులను ఉన్నవి ఉన్నట్లుగా వర్ణిస్తే దాన్ని స్వభావోక్తి అలంకారం అంటారు.

♦ **కింది పద్య పదాలకు గురు, లఘువులను గుర్తించి, గణ విభజన చేసి, అవి ఏ పద్యాలకు సంబంధించినవో రాయండి.**

1.

| మ | స | జ | స | త | త | గ |
|---|---|---|---|---|---|---|
| U U U | I I U | I U I | I I U | U U I | U U I | U |

ఆయేమీ యొకరా ణివాస మునుబు ణ్యావాస మున్దెచ్చి నా
పద్యం: శార్దూలాం
గణాలు: మ, స, జ, స, త, త, గ
యతి మైత్రి: 1-13 అక్షరాలు

2.

| స | భ | ర | న | మ | య | వ |
|---|---|---|---|---|---|---|
| I I U | U I I | U I U | I I I | U U U | I U U | I U |

అనల జ్యోతుల నీపతి వ్రతలఁ బాపాచా రులైడా యుభూ
పద్యం: మత్తేభం
గణాలు: స, భ, ర, న, మ, య, వ
యతి మైత్రి: 1-14 అక్షరాలు

♦ **కింది పదాలను విడదీసి, సంధి పేర్లు రాయండి.**

1. పుణ్యావాసము = పుణ్య + ఆవాసము – సవర్ణదీర్ఘ సంధి
2. మదోన్మాదము = మద + ఉన్మాదము – గుణ సంధి
3. స్నిగ్ధాంబుధ = స్నిగ్ధ + అంబుధ – సవర్ణదీర్ఘ సంధి
4. సరభసోత్సాహం = సరభస + ఉత్సాహం – గుణసంధి
5. గుణౌద్ధత్యం = గుణ + ఔద్ధత్యం – వృద్ధి సంధి
6. రసైక స్థితి = రస + ఏకస్థితి – వృద్ధి సంధి
7. బంధమూడ్చి = బంధము + ఊడ్చి – ఉత్వ సంధి
8. అవ్వారల = ఆ + వారల – త్రిక సంధి
9. భక్తురాలు = భక్త + ఆలు – రుగాగమ సంధి
10. బాలెంతరాలు = బాలెంత + ఆలు – రుగాగమ సంధి
11. గుణవంతురాలు = గుణవంత + ఆలు – రుగాగమ సంధి
12. దేశాల = దేశము + ల – లులనల సంధి
13. పుస్తకాలు = పుస్తకము + లు – లులనల సంధి
14. సమయాన = సమయము + న – లులనల సంధి
15. వాఙ్మయం = వాక్ + మయం – అనునాసిక సంధి
16. రాణ్మహేంద్రవరం = రాట్ + మహేంద్రవరం –అనునాసిక సంధి
17. జగన్నాథుడు = జగత్ + నాథుడు – అనునాసిక సంధి
18. తన్మయము = తత్+ మయము – అనునాసిక సంధి
19. రాణ్మణి = రాట్ + మణి – అనునాసిక సంధి
20. మరున్నందనుడు = మరుత్ + నందనుడు – అనునాసిక సంధి

## జానపదుని జాబు

♦ **కింది పదాలను విడదీసి, సంధి పేరు రాయండి.**

1. ఆహాహా = ఆహా + ఆహా – ఆమ్రేడిత సంధి
2. ఏమేమి = ఏమి + ఏమి – ఆమ్రేడిత సంధి
3. అక్కడక్కడ = అక్కడ + అక్కడ – ఆమ్రేడిత సంధి
4. పట్టపగలు = పగలు + పగలు – ఆమ్రేడిత సంధి
5. పూరెమ్మ = పూవు + రెమ్మ – ప్రాతాది సంధి
6. పూఁదోట = పూవు + తోట – ప్రాతాది సంధి
పూ + తోట – సరళాదేశ సంధి
7. మీఁగడ = మీఁదు + కడ – ప్రాతాది సంధి
మీ + కడ – సరళాదేశ సంధి
8. కెందామరలు = కెంపు + తామరలు – ప్రాతాది సంధి
కెం + తామరలు – సరళాదేశ సంధి
9. ప్రాయిల్లు = ప్రాత + ఇల్లు – ప్రాతాది సంధి
ప్రా + ఇల్లు – యడాగమ సంధి

♦ **కింది సామాన్య వాక్యాలను సంశ్లిష్ట వాక్యాలుగా మార్చి రాయండి.**

1. మహేశ్ పాఠం చదివాడు. మహేశ్ పాఠం అర్థం చేసుకున్నాడు.
జ. మహేశ్ పాఠం చదివి, అర్థం చేసుకున్నాడు.
2. వైద్యుడు ప్రథమ చికిత్స చేస్తాడు. వైద్యుడు మందులు ఇస్తాడు.
జ. వైద్యుడు ప్రథమ చికిత్స చేశాక మందులు ఇస్తాడు.
3. మనస్విని టీవీ చూస్తుంది. మనస్విని నృత్యం చేస్తుంది.
జ. మనస్విని టీవీ చూస్తూ నృత్యం చేస్తుంది.

♦. **కింది సామాన్య వాక్యాలను సంయుక్త వాక్యాలుగా మార్చి రాయండి.**

1. రామకృష్ణారెడ్డి గురువు. వేంకటరమణ శిష్యుడు.
జ. రామ కృష్ణారెడ్డి వేంకటరమణలు గురుశిష్యులు.
2. చందన సంగీతం నేర్చుకుంటుంది. చందన నృత్యం నేర్చుకుంటుంది.
జ. చందన సంగీతం, నృత్యం నేర్చుకుంటుంది.
3. హరికకు పాడటమంటే ఆసక్తి. హరికకు వినడమంటే విరక్తి.
జ. హరికకు పాడటమంటే ఆసక్తి, కానీ వినడమంటే విరక్తి.
4. రాజు బడికి వచ్చాడు. నాయుడు బడికి వచ్చాడు. ప్రసాద్ బడికి వచ్చాడు.
జ. రాజు, నాయుడు, ప్రసాద్‌లు బడికి వచ్చారు.
5. ఆయన కవి. ఆయన గాయకుడు. ఆయన విద్యావేత్త.
జ. ఆయన కవి, గాయకుడు, విద్యావేత్త.

# సార్క్ దేశాల విపత్తు నిర్వహణ కేంద్రం ఎక్కడ ఉంది?



బొమ్మనబోయిన శ్రీనివాస్
సీనియర్ ఫ్యాకల్టీ

## ప్రకృతి వైపరీత్యాలు

### మాదిరి ప్రశ్నలు

1. భారతదేశంలో తరచుగా తుఫానులకు గురయ్యే ప్రాంతాలు ఏవి?
ఎ) తూర్పు, ఈశాన్య ప్రాంతాలు
బి) తూర్పు, ఆగ్నేయ ప్రాంతాలు
సి) పశ్చిమ, నైరుతి ప్రాంతాలు
డి) పశ్చిమ, వాయవ్య ప్రాంతాలు

2. వరదలు ఎక్కువగా సంభవించే మైదాన ప్రాంతాలు ఏవి?
ఎ) గంగా సింధూ మైదానం
బి) దక్కన్ పీఠభూమి మైదాన ప్రాంతం
సి) కృష్ణా– గోదావరి డెల్టా మైదానం
డి) గంగా–బ్రహ్మపుత్ర మైదానం

3. దక్షిణ భారతదేశంలో తీవ్ర కరువుకు గురయ్యే ప్రాంతం ఏది?
ఎ) రాయలసీమ (ఆంధ్రప్రదేశ్)
బి) కొంగునాడు (తమిళనాడు)
సి) దక్షిణ తెలంగాణ
డి) వయనాడు (కేరళ)

4. కింది వాటిలో వేగంగా వచ్చే విపత్తులు కానివి ఏవి?
ఎ) అగ్నిపర్వతాలు పగిలిపోవడం
బి) కొండ చరియలు విరిగిపడటం
సి) వరదలు రావడం
డి) కరువుకాటకాలు సంభవించడం

5. కింది వాటిలో విపత్తుల నిర్వహణ చర్యలకు సంబంధించనిది ఏది?
ఎ) విపత్తులు రాకుండా ఆపడం
బి) విపత్తుల ప్రభావాన్ని తగ్గించడం
సి) విపత్తులను ఎదుర్కొనే సంసిద్ధతను ఏర్పరచడం
డి) పైవేవీ కావు

6. 'సునామీ' అనే పదంలో 'సు' అంటే జపాన్ భాషలో అర్థమేమిటి?
ఎ) అల బి) ప్రమాదం
సి) సముద్రం డి) రేవు

7. సునామీకి సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
ఎ) సునామీ అలలు తీరాన్ని చేరుతున్నప్పుడు వాటి వేగం, తరంగ దైర్ఘ్యం తగ్గుతుంది
బి) సముద్రంలో భూపలకల కదలికల వల్ల, అగ్నిపర్వతాల విస్ఫోటనం వల్ల, కొండచరియలు విరిగిపడటం వల్ల సునామీ వస్తుంది
సి) రోజులో ఏ సమయంలోనైనా సునామీ సంభవించవచ్చు
డి) పైవన్నీ సరైనవే

8. తక్కువ వర్షపాతం కురవడం అంటే?
ఎ) సగటు వర్షపాతం కంటే తక్కువగా వర్షం పడటం
బి) సగటు వర్షపాతం కంటే 20-59 శాతం తక్కువగా వర్షం పడటం
సి) సగటు వర్షపాతం కంటే 19 శాతం ఎక్కువ నుంచి 19 శాతం తక్కువ వరకు వర్షపాతం ఉండడం
డి) సగటు వర్షపాతంలో 60 శాతం కంటే తక్కువగా వర్షం పడటం

9. కరువు ప్రభావం వల్ల ఏర్పడే తీవ్ర పరిణామాల్లో కింది వాటిలో లేనిది ఏది?
ఎ) భూగర్భ నీటిమట్టం పడిపోతుంది
బి) ప్రజల వలసలు పెరుగుతాయి
సి) వ్యవసాయ అనుబంధ రంగాల్లోని ప్రజల కొనుగోలు శక్తి పడిపోతుంది
డి) పైవేవీ కావు

10. IWMPను విస్తరించండి.
ఎ) Integrated Watershed Management Programme
బి) Internal Water Management Programme
సి) Integrated Water Maintenance Project
డి) Internal Watershed Management Project

11. 'టెర్రరిజం' (ఉగ్రవాదం) అనే ఆంగ్ల పదం 'Terrorisme' అనే ఏ భాషాపదం నుంచి ఉద్భవించింది?
ఎ) గ్రీక్ బి) ఫ్రెంచ్
సి) లాటిన్ డి) ఇటాలియన్

12. భూకంపం సంభవించే ప్రాంతాన్ని ఏమని పిలుస్తారు?
ఎ) భూకంప నాభి
బి) భూకంప అధికేంద్రం
సి) భూకంప ద్రోణి
డి) భూకంప పరివాహం

13. భూకంపాలను నమోదు చేసే కేంద్రాలకు మొదటగా చేరే తరంగాలు ఏవి?
ఎ) P తరంగాలు బి) S తరంగాలు
సి) M తరంగాలు డి) L తరంగాలు

14. కింది వాటిలో 'ర్యాలీ తరంగాలు' ఏవి?
ఎ) P తరంగాలు బి) S తరంగాలు
సి) T తరంగాలు డి) L తరంగాలు

15. భూ ఉపరితలంపై నష్టానికి కారణమవుతున్న భూకంప తరంగాలు ఏవి?
ఎ) ప్రాథమిక తరంగాలు
బి) గౌణ తరంగాలు సి) దీర్ఘ తరంగాలు
డి) చర్యశీలా తరంగాలు







16. లోతునాభి (Deep Focus) భూకంపాలు అంటే?
ఎ) భూకంప నాభి లోతు 300కి.మీ. కంటే అధికంగా ఉండి ఏర్పడే భూకంపాలు
బి) భూకంప నాభి లోతు 500కి.మీ. కంటే అధికంగా ఉండి ఏర్పడే భూకంపాలు
సి) భూకంప నాభి లోతు 300కి.మీ.– 500కి.మీ. మధ్య ఉండి ఏర్పడే భూకంపాలు
డి) భూకంప అధికేంద్రానికి అతి లోతుగా ఏర్పడే భూకంపాలు

17. కింది వాటిలో భూకంపాలు సంభవించడానికి కారణం కానిది ఏది?
ఎ) హిమ సంపాతాలు
బి) భూపాతాలు
సి) అత్యధిక స్థాయిలో అంతర్భూజల నిక్షేపాలను వినియోగించడం
డి) పైవేవీ కావు

18. అత్యధికంగా భూకంపాలు సంభవించే ప్రాంతాల్లో కింది వాటిలో లేనిది ఏది?
ఎ) అల్యూషియన్ ద్వీపాలు
బి) కాకసస్ పర్వతాలు
సి) కురైల్ ద్వీపాలు డి) అక్సైచీ పర్వతాలు

19. కింది వాటిలో అత్యంత తీవ్ర భూకంపం ఏది?
ఎ) కోయనా భూకంపం (మహారాష్ట్ర– 1967)
బి) ఉత్తర కాశీ భూకంపం (ఉత్తరప్రదేశ్– 1991)
సి) లాతూరు భూకంపం (మహారాష్ట్ర– 1993)
డి) భుజ్ భూకంపం(గుజరాత్– 2001)

20. 'ఫుజిటా స్కేలు' ఏ ప్రకృతి విధ్వంసాన్ని వర్గీకరిస్తుంది?
ఎ) భూకంపాలు బి) టోర్నెడోలు
సి) సునామీలు డి) భూపాతాలు

21. జాతీయ విపత్తుల నిర్వహణ దినోత్సవాన్ని ఎప్పుడు నిర్వహిస్తారు?
ఎ) డిసెంబర్ 28 బి) అక్టోబర్ 29
సి) మే 10 డి) జూన్ 27

22. సాధారణంగా సునామీ సగటు వేగం ఎంత ఉంటుంది?
ఎ) 800 కి.మీ./గం.
బి) 500 కి.మీ./గం.
సి) 1000 కి.మీ./గం.
డి) 200 కి.మీ./గం.

23. ఇంటర్నేషనల్ సునామీ ఇన్ఫర్మేషన్ సెంటర్ ఎక్కడ ఉంది?
ఎ) ఇవా (హవాయి)
బి) హొనోలులు (హవాయి)
సి) పాల్మర్ (అలస్కా) డి) గోవా

24. జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థను ఏ సంవత్సరంలో నెలకొల్పారు?
ఎ) 2005 బి) 2006
సి) 2008 డి) 2009

25. జాతీయ విపత్తు స్పందన దళం (National Disaster Response Force) ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?
ఎ) హైదరాబాద్ బి) చెన్నై
సి) న్యూఢిల్లీ డి) ముంబై

26. కింది వాటిలో విపత్తు నిర్వహణ చర్యల్లో భాగం కాని కార్యక్రమం ఏది?
ఎ) సహాయక చర్యలు చేపట్టడం
బి) నియంత్రణ
సి) పునరావాసం కల్పించడం
డి) ఉపశమన చర్యలు

27. నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ చైర్మన్‌గా ఎవరు వ్యవహరిస్తారు?
ఎ) కేంద్ర హోం మంత్రి
బి) కేంద్ర రక్షణ మంత్రి
సి) కేంద్ర పర్యావరణ విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి
డి) ప్రధానమంత్రి

28. 'డిజాస్టర్' (విపత్తు) అనే ఆంగ్ల పదం 'Dusaster' అనే గ్రీకు పదం నుంచి వచ్చింది. దాని అర్థం ఏమిటి?
ఎ) ప్రమాదకరమైన పక్షి
బి) దుష్ట రాక్షసి సి) చెడు నక్షత్రం
డి) శాంతి దేవత

29. రిక్టర్ స్కేల్‌పై భూకంప తీవ్రత 7.0గా నమోదైతే, అది ఎన్ని అణుబాంబుల శక్తితో సమానంగా అంచనా వేస్తారు?
ఎ) 100 బి) 1000
సి) 10 డి) 10,000

30. ఇప్పటివరకు అత్యధిక ప్రాణ నష్టం కలిగించిన తుఫాన్ ఏది?
ఎ) కత్రినా బి) టిప్
సి) భోలా డి) ఐలా

31. భూకంప సముద్ర తరంగం అంటే?
ఎ) భూకంపం బి) సునామీ
సి) టోర్నెడో డి) భూపాతం

32. 'టోర్నెడో' అనే ఆంగ్ల పదం 'Tronada' అనే స్పానిష్ భాషాపదం నుంచి వచ్చింది. దాని అర్థం ఏమిటి?
ఎ) గాలి తుఫాను బి) మెరుపుల వర్షం
సి) భయంకరమైన ఉరుము
డి) ఉరుముల తుఫాను

33. అతి తీవ్రమైన టోర్నెడోల వాయువేగం గంటకు ఎన్ని కిలోమీటర్లు?
ఎ) 100 పైన బి) 200 పైన
సి) 300 పైన డి) 500 పైన

34. కాన్సాస్ (USA) నగరంలోని ఒక పింఢి బస్తా ఏ ప్రకృతి విపత్తు వల్ల 177 కి.మీ. దూరంలోని ప్రదేశంలో లభించింది?
ఎ) సునామీ బి) భూపాతం
సి) వరదలు డి) టోర్నెడో

35. ప్రపంచంలోనే అత్యంత తీవ్రమైన టోర్నెడోలు ఏ దేశంలో సంభవిస్తున్నాయి?
ఎ) యు.ఎస్.ఎ. బి) కెనడా
సి) బంగ్లాదేశ్ డి) న్యూజిలాండ్

36. భూపాతాలకు దారితీసే ప్రధాన కారణాల్లో కింది వాటిలో లేనిది ఏది?
ఎ) భూసహజ ప్రకంపనలు
బి) అటవీ నిర్మూలన
సి) శిలా శైథిల్యం డి) గనుల తవ్వకం

37. 'అంతర్జాతీయ ప్రకృతి వైపరీత్యాల తగ్గింపు దశాబ్దం'గా యూఎన్‌వో ఏ కాలాన్ని ప్రకటించింది?
ఎ) 2000-2010 బి) 1990-2000
సి) 2005-2015 డి) 2010-2020

38. కింది వాటిలో 'కేంద్రీయ ఉద్వేదనం' ద్వారా ఏర్పడిన అగ్నిపర్వతం ఏది?
ఎ) ఎట్నా బి) క్రాకటోవా
సి) కిలిమంజారో డి) హెల్యాకోలా

39. కింది వాటిలో ప్రపంచ మధ్య పర్వత మేఖలలో ఉన్న అగ్నిపర్వతం ఏది?
ఎ) వెసూవియస్ బి) ఫ్యూజియామా
సి) బారెన్ డి) మానాలోవా

40. 'మధ్యధరా సముద్రపు దీపస్తంభం' అని ఏ అగ్నిపర్వతాన్ని పిలుస్తారు?
ఎ) కిలిమంజారో బి) స్ట్రాంబోలి
సి) నార్కొండం డి) ఫ్యూజియామా

41. సార్క్ దేశాల విపత్తు నిర్వహణ కేంద్రం ఎక్కడ ఉంది?
ఎ) ఢాకా బి) కొలంబో
సి) ఖాట్మండ్ డి) న్యూఢిల్లీ

42. ప్రపంచ విపత్తు నివేదికను ఎవరు తయారు చేస్తారు?
ఎ) యూఎన్‌వో
బి) ఇంటిగ్రేటెడ్ ప్యానెల్ ఆన్ క్లైమేట్ చేంజ్
సి) ఇంటర్నేషనల్ రెడ్‌క్రాస్ సొసైటీ
డి) ఇంటర్నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ఆర్గనైజేషన్

43. విపత్తు నిర్వహణలో అత్యంత ముఖ్యమైన అంశం ఏది?
ఎ) ఉపశమన చర్యలు
బి) విపత్తు హెచ్చరిక సి) పునరావాసం
డి) నష్ట నివారణ చర్యలు

#### సమాధానాలు

1) బి 2) డి 3) ఎ 4) డి 5) ఎ
6) డి 7) డి 8) బి 9) డి 10) ఎ
11) బి 12) ఎ 13) ఎ 14) డి 15) సి
16) ఎ 17) డి 18) బి 19) డి 20) బి
21) బి 22) ఎ 23) బి 24) ఎ 25) సి
26) బి 27) డి 28) సి 29) ఎ 30) సి
31) బి 32) డి 33) బి 34) డి 35) సి
36) ఎ 37) బి 38) ఎ 39) ఎ 40) బి
41) డి 42) సి 43) బి

### గతంలో వచ్చిన ప్రశ్నలు

1. ఆఫ్రికాలోని 'గుడ్‌హోప్ అగ్రం' వద్ద భూకంపం సంభవించింది. దాని 'S' తరంగాలు కింది వాటిలో ఏ ప్రాంతానికి ముందుగా చేరుతాయి?
*(డీఎస్సీ-2012)*
ఎ) బ్రెజిల్ బి) ఈజిప్ట్
సి) ఆస్ట్రేలియా డి) అంటార్కిటికా

2. 2004లో హిందూ మహాసముద్రంలో వచ్చిన చారిత్రాత్మక సునామీ మాగ్నిట్యూడ్ ఎంత?
*(డీఎస్సీ-2012)*
ఎ) 6.0 బి) 7.0
సి) 8.0 డి) 9.0

3. ప్రపంచంలో అత్యంత చురుకుగా ఉన్న అగ్నిపర్వతం ఏది? *(టెట్-2017)*
ఎ) మౌంట్ వెసూవియస్
బి) స్ట్రాంబోలి
సి) మౌంట్ కిలిమంజారో
డి) ఫ్యూజియామా

4. మెక్సికో సింధుశాఖలో ఏర్పడే చక్రవాతాలను ఏమంటారు? *(టెట్ - 2014)*
ఎ) టైఫూన్లు బి) హరికేన్లు
సి) సైక్లోన్లు డి) విల్లీ-విల్లీ

5. ద్రవ పదార్థాల ద్వారా ప్రసరించలేని భూకంప తరంగాలు ఏవి?
*(డీఎస్సీ-2006)*
ఎ) S తరంగాలు బి) M తరంగాలు
సి) L తరంగాలు డి) P తరంగాలు

#### సమాధానాలు

1) బి 2) డి 3) బి 4) బి 5) ఎ





# గండికోటకు జలం..రాజన్న పుణ్యం

సాక్షి, కడప:

ప్రజలకోసం పరితపించే నాయకులు కొందరైతే...ప్రచారం కోసం ఆరాటపడేవారు మరికొందరు. రెండోరకం నాయకులు చేసేది గోరంత...చెప్పుకునేది కొండతంగా ఉంటుంది. అచ్చం అలాగే గండికోట ప్రాజెక్టు వ్యవహారంలో తేటతెల్లమవుతోంది. తెలుగుదేశం పార్టీ అధినేత బాబు మొదలుకొని నాయకులంతా సొమ్ము ఒకరిది...సోకు మరొకరిదిగా అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. తామే ప్రాజెక్టును కట్టించామని, కృష్ణా జలాలు తెచ్చామని ఫోజులు కొడుతుండడం పట్ల విశ్లేషకులు సైతం మండిపడుతున్నారు. ప్రాజెక్టుకు సంబంధించి పనులన్నీ వైఎస్సార్ హయాంలోనే పూర్తి చేసినా...అధికారిక గణాంకాలు రూఢీ చేస్తున్నా ఏదో ఒక రకంగా ప్రజలను మాయ చేసి టీడీపీ చేసినట్లుగా ఆర్భాటం చేస్తున్నారు.

సాగునీటికి ఆ ప్రాజెక్టు ఓవరం.అందు కోసం మూడు దశాబ్దాలుగా ప్రత్యక్ష పోరాటం నడిచింది. నాటితరం నాయకుల స్వప్నికగా నిలిచింది. వారందరీ ఆశలు ఫలించాయి. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్తశుద్ధి ఫలితంగా రూపు దాల్చింది. అదే గండికోట ప్రాజెక్టు. జిల్లాకు 'గుండెకాయ' లాంటిది. తెలుగుదేశం నాయకులు ఓవైపు వివక్షత ప్రదర్శిస్తూనే మరోవైపు 'డోలు...బాజా' చేతబూని సన్నాయి నొక్కులు ఎత్తుకున్న వైనమిది.

మెట్టప్రాంతమైన రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టులు నిర్మించాలని 80వ దశకంలో పెద్దఎత్తున ఉద్యమం నడిచింది. రాయలసీమ ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తూ నాటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు 1988లో గాలేరు–నగరి, ఆ తర్వాత హంద్రీ–నీవా, వెలిగొండ ప్రాజెక్టులను ప్రకటించి శంకుస్థాపన చేశారు. తర్వాత వేగంగా పనులు చేపట్టింటే ఏనాడో మనుగడలోకి వచ్చేది. కాగా అప్పటి కాంగ్రెస్ పాలకులు గాలేరు–నగరిపై అధ్యయనం పేరుతో ఒక కమిటీని నియమించి తీవ్ర కాలయాపన చేసిందని విశ్లేషకులు వెల్లడిస్తున్నారు. దీంతో పుణ్యకాలం కాస్త పూర్తయి కాంగ్రెస్ గద్దె దిగాల్సి వచ్చింది. అనంతరం ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం, ఎన్టీఆర్ ముఖ్యమంత్రి పీఠం అధిష్టించడంతో సాగునీటి ప్రాజెక్టులు ప్రాణం పోసుకుంటాయని రాయలసీమవాసులు భావించారు. అంతలోనే చంద్రబాబు జిత్తుల మేరకు ఎన్టీయార్ పదవీచ్యుతుడయ్యారు.

## సీబీఆర్ లిఫ్ట్ సైతం...

తుంగభద్ర హైలెవెల్ కెనాల్‌లో అంతర్భాగంగా గతంలో పులివెందుల బ్రాంచ్‌కెనాల్ నిర్మించారు. టీబీ డ్యాంలో పూడికపేరుకపోవడం, ఎగువప్రాంతాల నీటి అక్రమ వినియోగం వంటి కారణాల వల్ల పీబీసీ ఏనాడు పూర్తి సామర్థ్యంతో సాగునీరు అందలేదు. దీనిని దృష్టిలో ఉంచుకొని సీబీఆర్‌కు గండికోట నుంచి 8.3టీఎంసీల నీటిని 5 లిఫ్ట్‌లు ద్వారా తీసుకెళ్లే బృహత్తర పథకానికి కూడ వైఎస్‌రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి హోదాలో శ్రీకారం చుట్టారని నిపుణులు వివరిస్తున్నారు. గండికోట నుంచి సీబీఆర్ లిఫ్ట్ మార్గమధ్యంలో 12,000 ఎకరాలకు సాగునీరు అందించి, పలు గ్రామాలకు తాగునీరు ఇస్తూనే, ఐదు దశలల్లో లిఫ్ట్ ప్రక్రియ ద్వారా మొత్తం 1,08,300 ఎకరాలు ఆయకట్టుకు బిందు, తుంపర సేద్యం పద్ధతుల ద్వారా సాగునీరు అందించడానికి సిద్ధమయ్యారు. ఆమేరకు సీబీఆర్ లిఫ్ట్ రూ.1343కోట్ల అంచనా వ్యయంతో చేపట్టారు. అందులో రూ.1200 కోట్లు ఇప్పటి వరకు ఖర్చు చేశారు. ఈ మొత్తంలో రూ.1090కోట్లు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వం భరించిందని అధికారిక గణాంకాలు రూఢీ చేస్తున్నాయి. తదుపరి రోశయ్య, కిరణ్ సర్కార్‌లు ప్రస్తుత చంద్రబాబు ప్రభుత్వం కలిపి వెచ్చించిన మొత్తం కేవలం రూ. 80కోట్లు అన్న వాస్తవిక విషయాన్ని పలువురు వివరిస్తున్నారు.

## ప్రాజెక్టులకు పాడె కట్టిన చంద్రబాబు

ముఖ్యమంత్రిగా చంద్రబాబు సాగునీటి ప్రాజెక్టులకు పాడె కట్టారు. మరోవైపు ఓట్లు కోసం అవే ప్రాజెక్టులను ప్రచారాస్త్రాలుగా వాడుకున్నారని పరిశీలకులు పేర్కొంటున్నారు.1996 పార్లమెంటు ఎన్నికల ముందు ఓట్ల కోసం ముఖ్యమంత్రి హోదాలో మరోమారు గండికోట ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన అనంతరం శరవేగంగా పనులు చేశారంటే అదీ లేదు. మళ్లీ ఎన్నికల్లో ప్రజలకు చెప్పుకోవాలి కాబట్టి 1999 సాధారణ ఎన్నికలకు ముందు 1998లో వామికొండ వద్ద మరోమారు శంకుస్థాపన చేశారు. ఎన్నికల అనంతరం అదే ప్రాజెక్టును (నాన్‌ప్రియారిటీ) అప్రాధాన్యత జాబితాలో చేర్చారు. పైగా కృష్ణస్వామి కమిటీ వేసి జీఎన్‌ఎస్‌ఎస్‌కు గండికొట్టే ప్రయత్నాలు చేశారని పలువురు రాయలసీమ ఉద్యమకారులు వెల్లడిస్తున్నారు. చంద్రబాబు తొమ్మిదేళ్ల పాలనలో ఈ ప్రాజెక్టుకు ఆయన ఖర్చు చేసింది నామమాత్రమేనని అధికారిక గణాంకాలు రూఢీ చేస్తున్నాయి. ఆమొత్తం సిబ్బంది జీతభత్యాలకు మినహా ప్రాజెక్టు పనులు ఒక్క అడుగు ముందుకు సాగలేదని పలువురు వివరిస్తున్నారు.

## ప్రాణం పోసిన దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్

2004లో డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టగానే సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలకు ఎనలేని ప్రాధాన్యం ఇచ్చారు. కేవలం ఐదేళ్ల కాలంలో గాలేరు–నగరి కోసం రూ. 3916.24 కోట్లు ఖర్చు చేశారని అధికారిక లెక్కలు వెల్లడిస్తున్నాయి. మొదటి దశలో భాగమైన అవుకు నుంచి గండికోటకు వరదకాలువ, గండికోట రిజర్వాయర్, టన్నెల్, వామికొండ, సర్వరాయసాగర్ పనులు సుమారు 85 శాతం పూర్తి చేశారు. అవుకు రిజర్వాయర్ కాంప్లెక్స్ సామర్థ్యాన్ని 4.8 టీఎంసీలకు పెంపు, గోరకల్లు నిర్మాణ పనులు దాదాపుగా పూర్తి చేశారని నిపుణులు వివరిస్తున్నారు. మరీ ముఖ్యంగా సీమ ప్రాజెక్టుల భవితవ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ సామర్థ్యాన్ని 44వేల క్యూసెక్కులకు పెంచారని పేర్కొంటున్నారు. గండికోటప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేసి 2010లో సాగునీరు నిల్వ చేయాలనే సంకల్పంతో చేపట్టారు. ఆమేరకు పనులు తుదిదశకు చేరుకున్న సమయంలో అర్థాంతరంగా ముఖ్యమంత్రి దివగంతులు కావడం, తర్వాత ప్రాజెక్టులకు రాజకీయ గ్రహణం పట్టిందని పలువురు విశ్వసిస్తున్నారు. అలాగే గండికోట , వామికొండ, సర్వరాయసాగర్ ప్రాజెక్టులకు దాదాపు 534 కోట్ల అంచనా వ్యయంతో ప్రారంభం కాగా, దాదాపు రూ. 440 కోట్లకు పైగా పనులు వైఎస్సార్ హయాంలోనే పూర్తయ్యాయి. గండికోట ప్రాజెక్టు అంతా కూడా వైఎస్సార్ హయాంలోనే రూపుదిద్దుకుంది. అలాగే టన్నల్ పనులు కూడా రూ. 376.14 కోట్ల అంచనా వ్యయంతో ప్రారంభమైన ఆయన చనిపోయిన నాటికే దాదాపుగా పూర్తయ్యాయి. ప్రస్తుతం అన్నో ఇన్నో పెండింగ్ పనులతో మిగిలిపోయిన సర్వరాయసాగర్ లాంటి ప్రాజెక్టుల పనులను నేటికీ ప్రస్తుత టీడీపీ సర్కార్ చేయలేక చతికిలపడింది.

కాగా మునుపు గాలేరు–నగరి సుజల స్రవంతి పథకంలో తొలుత గండికోట లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం లేదు. పులివెందుల నియోజకవర్గానికి తాగు, సాగునీరు ఇవ్వాలన్న ఉద్దేశంతో ఈ పథకానికి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రూపకల్పన చేశారు. పైడిపాలెం వద్ద 6టీఎంసీల సామర్థ్యంతో రిజర్వాయర్ ఏర్పాటు చేయడం ద్వారా తొండూరు, సింహాద్రిపురం, కొండాపురం మండలాల్లోని చెరవులను ఆయకట్టు స్థిరీకరణ పలు గ్రామాలకు తాగునీరు అందించాలనేది ఆయన ఉద్దేశం పైడిపాళెం ప్రాజెక్టు అంచనా విలువ తొలుత రూ.712 కోట్లు కాగా అందులో రూ.690 కోట్లు మూడున్నర సంవత్సరాల్లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్‌రాజశేఖరరెడ్డి వెచ్చించారు. తర్వాత కాలంలో ఎలాంటి పురోగతి లేకపోగా, గత మూడేళ్లుగా చంద్రబాబు ప్రభుత్వహాయాంలో కేవలం రూ.23.8కోట్లు మాత్రమే ఖర్చు చేశారు.



## చీప్‌'ట్రిక్స్'కే ప్రాధాన్యం

'చిత్తశుద్ధి లేని శివపూజలేలా' అన్నట్లుగా తెలుగుదేశం నాయకులు శైలి ఉంటోందని విశ్లేషకులు దెప్పిపొడుస్తున్నారు. ఓట్లు –సీట్లు రాజకీయాలే లక్ష్యంగా 'పులివెందులకు కుప్పం కంటే ముందే నీళ్లు ఇస్తున్నాం' అంటూ బాకా ఊదుకోవడం మినహా ప్రాజెక్టుల నిర్మాణంలో తెలుగుదేశం నాయకులు వైఫల్యం అడుగడుగునా తేటతెల్లమైందని పలువురు వివరిస్తున్నారు. గండికోట ప్రాజెక్టు 26 టీఎంసీలు నీరు నిల్వ చేసుకునే సామర్థ్యం ఉంది. అక్కడి నుంచి వామికొండ, సర్వారాయసాగర్, మైలవరం ప్రాజెక్టులతోపాటు పైడిపాళెం, లింగాలలిఫ్ట్‌ల ద్వారా నీరు నిల్వ చేయగల్గితే జిల్లా సశ్యశామలం కానుంది. ఆదిశగా వేగవంతంగా చర్యలు చేపడితే మరింత ప్రయోజనకరంగా ఉంటుంది. ఈఅంశాన్ని 'గాలికొదిలి' 'ఎవరో కష్టపడి పుట్టించిన బిడ్డను ఎత్తుకొని ముద్దులాడినట్లు'గా టీడీపీ నేతల వైఖరి ఉంటోందని పలువురు ఆరోపిస్తున్నారు. 2013లోనే అప్పటి ప్రభుత్వం శ్రీశైలం నుంచి 5 టీఎంసీలు గండికోటకు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేయగలిగింది. అందులో 3 టీఎంసీలు గండికోటకు వచ్చిన విషయం విధితమే. కాగా ముంపువాసుల పరిహారం–పునరావాస సమస్య ఎదురుకావడంతో నీటి విడుదల ఆపాల్సి వచ్చింది. లేదంటే ఆనాడే పులివెందుల ప్రాంతానికి నీరు వచ్చేది.

ఏ.. జీ..

**అన్నదానం**

**కడప కార్పొరేషన్:** నూతన సంవత్సర వేడుకల సందర్భంగా రాజారెడ్డి వీధిలో ఫ్రాంక్లిన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. డీవీఎస్ చక్రవర్తిరెడ్డి ఛారిటబుల్ ట్రస్టు ఛైర్మెన్ రామసునీల్‌రెడి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కళ్యాణ్, శౌర్యారెడ్డి పాల్గొన్నారు.

**కేలండర్ ఆవిష్కరణ**

**కడప అగ్రికల్చర్:** ఏఐటీయూసీ అనుబంధ సంస్థ అయిన ఆంధ్ర ప్రదేశ్ విద్యుత్ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కేలండర్‌ను ఆవిష్కరించారు. హోచిమన్ భవన్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఏఐటీయుసీ జిల్లా కార్యదర్శి నాగసుబ్బారెడ్డి, మల్లికార్జునరెడ్డి, సృజన పాల్గొన్నారు.

**గాయత్రి జూనియర్ కళాశాలలో..**

**కడప ఎడ్యుకేషన్:** శ్రీగాయత్రి జూనియర్ కళాశాలలో ఆదివారం కొత్త సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## అక్రమంగా చేపలు పడితే చర్యలు

**ఒంటిమిట్ట :** చట్ట విరుద్ధంగా చేపల వేట సాగిస్తే కఠిన చర్యలు తప్పవని డీడీ చంద్రశేఖర్ రెడ్డి హెచ్చరించారు. ఆదివారం మండల కేంద్రమైన ఒంటిమిట్ట పరిధిలోని కోటపాడు సోమశిల వెనక జలాలలో మత్స్య శాఖ అధికారులు, టాస్క్ ఫోర్స్ సిబ్బంది పర్యటించారు. అధికారులు రావడాన్ని గమనించిన మత్స్యకారులు అక్కడినుంచి పరారయ్యారు. వారి నుంచి అలివి వల, సన్న ఎండు చాపలు స్వాధీనం చేసుకున్నామని చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమంగా చేపల వేట చేసే వేటగాళ్లు, దళారులపై కఠిన చర్యలు తప్పవన్నారు. అక్రమ వేటపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. దాడుల్లో ఏడీ నాగరాజు, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీ అక్రమాల కేసులో ఐదుగురు అరెస్టు



నిందితుల అరెస్ట్ చూపుతున్న సీఐ

**వేంపల్లె :** వేంపల్లె మండలం చింతలమడుగుపల్లె సొసైటీలో అక్రమాలకు పాల్పడిన కేసులో ఐదుగురు నిందితులను అరెస్టు చేసినట్లు పులివెందుల రూరల్ సీఐ రామకృష్ణుడు తెలిపారు. వీరిలో చింతలమడుగుపల్లె మాజీ సీఈఓ సీవీవీఎన్ ప్రసాద్‌తో పాటు రైతులు సుదర్శన్‌రెడ్డి, రామసుబ్బారెడ్డి, గంగిరెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి ఉన్నార న్నారు. జిల్లా కో ఆపరేటివ్ బ్యాంకు డిప్యూటీ రిజిస్ట్రార్ వెంకటసుబ్బయ్య ఫిర్యాదు మేరకు చింతలమడుగుపల్లె సొసైటీకి సంబంధించి రుణాల మంజూరు విషయంలో అక్రమాలకు పాలప్పడిన 17 మందిపై కేసు నమోదు చేశారు. వీరందరూ బోగస్ పట్టాదారు పాసు పుస్తకాలు పొంది సొసైటీలో రూ.64 లక్షల మేరకు డబ్బులు స్వాహా చేశారని సీఐ తెలిపారు.

## వేధింపులు తాళలేక వివాహిత ఆత్మహత్య



ఆత్మహత్య చేసుకున్న లక్ష్మీదేవి

**చిట్వేలి :** భర్త వేధింపులు తాళలేక ఓ వివాహిత బలవన్మరణానికి పాల్పడింది. వ్యసనాలకు బానిసై.. నిత్యం వేధింపులకు పాల్పడడంతో ఈ జీవితం వద్దనుకుని ఆత్మహత్య చేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు.. ఓబులవారిపల్లె మండలం బలిజపల్లెకు చెందిన లక్ష్మీదేవిని 2 సంవత్సరాల క్రితం చిట్వేలి కుమ్మర వీధికి చెందిన నాయిని వెంకటేష్‌కు ఇచ్చి వివాహం చేశారు. వీరికి 4 నెలల వయసున్న బాబు ఉన్నాడు. అయితే చెడు వ్యసనాలకు బానిసైన వెంకటేష్ భార్యను నిత్యం వేధిస్తూ ఉండేవాడు. దీంతో జీవితంపై విరక్తి చెందిన లక్ష్మీదేవి ఆదివారం తెల్లవారు జామున 4 గంటల సమయంలో ఇంట్లోని ఫ్యానుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి అక్క మలిశెట్టి వెంకటలక్షుమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రైల్వేకోడూరు సీఐ సాయినాథ్, ఎస్ఐ డాక్టర్ నాయక్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని రాజంపేట ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలు

**వల్లూరు :** కడప – తాడిపత్రి ప్రధాన రహదారిపై మండలంలోని తప్పెట్ల రైల్వే ఓవర్ బ్రిడ్జి సమీపంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు గాయపడ్డారు. స్థానికులు అందించిన సమాచారం మేరకు వివరాలిలా ఉన్నాయి. కడప పట్టణంలోని ఎన్‌జీఓ కాలనీకి చెందిన సయ్యద్ జహీర్ అహమ్మద్ కుటుంబంతో కలిసి సొంత పనిపై నానో కారులో ప్రొద్దుటూరు పట్టణానికి వెళుతున్నారు. తప్పెట్ల రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి సమీపంలో కుక్క అడ్డంరావడంతో దాన్ని తప్పించబోయి కారు అదుపు తప్పి రోడ్డు పక్కనున్న డివైడర్‌ను ఢీకొట్టింది. ప్రమాదంలో కారు దెబ్బ తినగా జహీర్ అహమ్మద్‌తో పాటు అతని భార్య రఫీ మున్నీసా బేగం, కుమారుడు షామీర్ అహమ్మద్, కోడలు షల్మా బేగంలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గమనించి వీరిని చికిత్స కోసం కడపకు తరలించారు.

## వైఎస్సార్ హయాంలోనే
# తొండూరు అభివృద్ధి



పులివెందుల – ముద్దనూరు మొగమూరు వాగుపై నిర్మించిన బ్రిడ్జి

- నాడు పరుగులు పెట్టిన ప్రగతి
- వైఎస్ ముందుచూపువల్లే ఈ ప్రాంతానికి కృష్ణా జలాలు
- ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలన్నదే లక్ష్యం
- వైఎస్ఆర్ మరణంతో ఆగిన అభివృద్ధి

**తొండూరు :**

దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ హయాంలో పులివెందుల నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు తీసింది. నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి కొరత రాకుండా చూశారు. తొండూరు మండల రైతాంగాన్ని ఆదుకునేందుకు రూ. వందల కోట్లు ఖర్చు పెట్టి ఈ ప్రాంత రైతాంగానికి ప్రధాన జీవనాధారమైన వ్యవసాయానికి నీటి కొరత లేకుండా చేసేందుకు గండికోట ద్వారా కృష్ణా జలాలు పైడిపాలెం ప్రాజెక్టుకు పంపింగ్ చేసి తద్వారా మండలంలోని మల్లేల, తొండూరు, సంతకొవ్వూరు, ఊడవగండ్ల, గంగనపల్లె తదితర చెరువులకు, కాలువల ద్వారా నీటిని అందించేందుకు నిశ్చయించారు. ఇందులో భాగంగా వేగంగా కాలువ పనులను చేపట్టి 85శాతం మేర పూర్తి చేశారు.



సంతకొవ్వూరు వద్ద కాలువలో ప్రవహిస్తున్న కృష్ణా జలాలు



రాజసేతు సాగర్ కింద కళకళలాడుతున్న వేరుశనగ పంట

### అభివృద్ధి పనులకు విరివిగా నిధులు

తొండూరు మండలంలో ఇనగలూరు సమీపంలోని మొగమూరు వాగులో గతంలో ఆర్టీసీ బస్సు పడి 42 మంది మృతి చెందారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఆ ఘోరం మళ్లీ పునరావృతమవకుండా పులివెందుల – ముద్దనూరు ప్రధాన రహదారిపై రూ.7 కోట్ల వ్యయంతో బ్రిడ్జిని ఏర్పాటు చేశారు. అలాగే కింద భాగంలో నీరు నిల్వ ఉండేందుకు చెక్ డ్యాం నిర్మించి.. దానికి రాజసేతు సాగర్ అని పేరు పెట్టారు. అలాగే రాజసేతు సాగర్‌లో వర్షపునీరు చేరి దిగువ ప్రాంతాలకు వృథా పోకుండా మరో రూ.7 కోట్ల వ్యయంతో రాజసేతు సాగర్ నుంచి మల్లేల, తొండూరు, ఊడవగండ్ల, గంగాదేవిపల్లె గ్రామాల్లోని చెరువులకు నీటిని నింపేందుకు ఎత్తిపోతల పథకాలను నిర్మించారు. తొండూరు – కోరవానిపల్లె గ్రామాల మధ్యలో రూ.2కోట్ల వ్యయంతో నూతనంగా చెరువును నిర్మించారు. పైడిపాలెం ప్రాజెక్టు నుంచి మల్లేల చెరువుకు కెనాల్‌ను ఏర్పాటు చేసి చీనీ రైతులను ఆదుకునేందుకు కాలువలు తవ్వించారు.

### ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలన్నదే ధ్యేయం

మహానేత వైఎస్ఆర్ పులివెందుల నియోజకవర్గంలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలన్న ఉద్దేశంతో మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టును ప్రారంభించారు. పులివెందుల నియోజకవర్గంలో రూ.2800కోట్ల వ్యయంతో పైలెట్ ప్రాజెక్టు కింద సంప్‌లు నిర్మించారు. అందులో భాగంగా మొట్టమొదటిసారిగా ఇనగలూరు వద్ద 2008 పైలెట్ ప్రాజెక్టును ప్రారంభించారు. ఈ ప్రాజెక్టు కింద దాదాపు 120 ఎకరాలలో నీటి తడులు అందించడం వల్ల రైతులు పచ్చని పంటలు పండించుకున్నారు. పైడిపాలెం ప్రాజెక్టు నుంచి కృష్ణా జలాలు వస్తుండటంతో కాలువలు, పొలాల్లో పారుతున్న నీటి ప్రవాహంలో వైఎస్ఆర్ కనిపిస్తున్నారని రైతులు చెబుతున్నారు.

### వైఎస్ఆర్ వల్లే కృష్ణా జలాలు



తొండూరు మండలానికి కృష్ణా జలాలు వస్తున్నాయంటే అది వైఎస్ఆర్ పుణ్యమే. ఆయన బతికి ఉండి ఉంటే ఇప్పటికే ప్రతి ఎకరాకు సాగునీరు అందించి ప్రజలు కష్టాలు తొలగిపోయేవి. ఇప్పడైనా ప్రభుత్వం గొప్పలు చెప్పడం మాని ప్రజల సమస్యలు పరిష్కరించాలి.

– సూర్యనారాయణరెడ్డి, రైతు, బూచుపల్లె

### వైఎస్ఆర్ తోనే అభివృద్ధి



తొండూరు మండలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయి. మండలంలో రాజసేతు సాగర్, ఎత్తిపోతల పథకంలో భాగంగా చెరువులు, కుంటలు, పైలెట్ ప్రాజెక్టులు నిర్మించడం వల్ల బోరుబావులలో నీరు సమృద్ధిగా ఉండటంతో పంటలు సాగు చేసుకుని జీవనం సాగిస్తున్నాం.

– ఆర్.సహదేవరెడి, రైతు, గంగనపల్లె

### వైఎస్ఆర్ మరణానంతరం ఆగిన అభివృద్ధి

వైఎస్ఆర్ మరణానంతరం పులివెందుల నియోజకవర్గంలో అభివృద్ధి స్తంభించిపోయింది. వైఎస్ఆర్ హయాంలో కాలువలు, డ్యాంలు, చెరువులు, ఎత్తిపోతల పనులు దాదాపు 85 శాతం పూర్తయ్యాయి. మిగిలిన 15 శాతం పనులు వైఎస్ఆర్ మరణానంతరం రోశయ్య, కిరణ్‌కుమార్, తెలుగుదేశం ప్రభుత్వాలు పనిచేసినా 15 శాతం పనులను పూర్తి చేయలేదు. ఇప్పుడు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో తెలుగుదేశం ప్రభుత్వం 15శాతం పనులను పూర్తి చేసి నీటిని విడుదల చేసి తామేదో గొప్పలు చేశామని చెబుతుండడాన్ని చూస్తున్న ఈ ప్రాంత రైతులు ముక్కున వేలేసుకుంటున్నారు.

## రాష్ట్రంలో ఏ ఒక్కరికి భద్రత లేకుండా పోతోంది

- మౌజన్ హత్య అత్యంత హేయం
- విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి




విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

**రాయచోటి అర్బన్ :** టీడీపీ ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో ఏ ఒక్కరికి భద్రత లేకుండా పోతోందని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం సాయంత్రం తన కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అధికార పార్టీ నేతలు, కార్యకర్తల దౌర్జన్యాలు రోజురోజుకు అధికమవుతున్నాయన్నారు. రాజమండ్రిలో మౌజన్‌ను గుర్తుతెలియని వ్యక్తులు అతి కిరాతకంగా హత్యచేయడం హేయమైన చర్య అన్నారు. మౌజన్ హత్యకు కారకులైన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా మరో మారు ఇలాంటి సంఘటనలు జరుగకుండా చూడాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మౌజన్ హత్యకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని, ఆయన కుటుంబాన్ని అన్ని రకాలుగా ఆదుకోవాలన్నారు. తమను ప్రశ్నించే వారు, వ్యతిరేకించే వారిపై టీడీపీ నేతలు నిర్ధాక్షిణ్యంగా దాడులు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. రాష్ట్రంలో ఎటుచూసినా భూముల ఆక్రమణ, రౌడీయిజం, అవినీతి పేట్రేగిపోతున్నాయని విమర్శించారు. జెర్రిపోతులపాళెంలో అధికారపార్టీ నేతలు దళిత మహిళను వివస్త్రను చేసి చితకబాదినా చర్యలు లేకపోవడం రాష్ట్రంలో అరాచక పాలనకు అద్దం పడుతోందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ జిల్లా అధికార ప్రతినిధి ఫయాజుర్ రహిమాన్, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ అఫ్జల్ అలీఖాన్, ఫయాజ్ అహమ్మద్ పాల్గొన్నారు.

## పెద్దాయన ముందుచూపుతోనే
# కృష్ణా జలాలు



వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ, కొండారెడ్డి

**లింగాల :** పెద్దాయన ముందుచూపు, కార్యదీక్ష ఫలితంగానే నేడు పులివెందుల ప్రాంతానికి కృష్ణా జలాలు వస్తున్నాయని లింగాల జెడ్పీటీసీ అనసూయమ్మ అన్నారు. ఆదివారం తన భర్త వైఎస్సార్ సీపీ నేత కొండారెడ్డితో కలసి గండికోట ప్రాజెక్టు వద్ద వైఎస్సార్ చిత్రపటానికి కృష్ణా జలాలతో అభిషేకం చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జలయజ్ఞంలో భాగంగా వైఎస్ఆర్ చేపట్టిన ప్రాజెక్టులు పూర్తి స్థాయిలో ప్రజలకు అందుబాటులోకి వచ్చాయన్నారు. దీంతో జిల్లాలో జలకళ సంతరించుకుందన్నారు. జిల్లా అంతట కృష్ణా జలాల రూపంలో వైఎస్ ఆత్మ ప్రవహిస్తోందన్నారు. జనవరి 3వ తేదీ సీఎం చంద్రబాబు గండికోట, సీబీఆర్‌ను ఏరియల్ సర్వే నిర్వహించి సీబీఆర్ వద్ద పైలాన్ ఆవిష్కరించనున్నారని.. ఆ సమయంలో చంద్రబాబుకు వైఎస్ చేపట్టిన అభివృద్ధి పనులు, జలయజ్ఞం ఫలాలు కనిపిస్తాయని చెప్పారు.

# మిరప పంటకు తెగుళ్లు

- సస్యరక్షణ చేపడితేనే ఆదాయం

కడప అగ్రికల్చర్ :

వాతావరణంలో మార్పులు, ఉష్ణోగ్రతల్లో తేడాలు రావడం ఫలితంగా ఇప్పుడిప్పుడే కాయలు కాస్తున్న మిరప పంట సరైన ఎదుగుదల లేక మొక్కలు పెరగడంలేదు. దీనివల్ల దిగుబడులు భారీగా తగ్గిపోయే అవకాశం ఉంది. ప్రస్తుతం మిరప పంటకు కింది ముడత, పై ముడత, మిడ్జీఈగ, కాయతొలుచు పురుగులు, పూతరాలటం, కొమ్మకుళ్లు తెగులు ఆశించి నష్టపరుస్తున్నట్లు గమనించామని, వీటిని నివారించకపోతే ఆర్థికంగా నష్టం సంభవిస్తుందని కడప ఉద్యానశాఖ అసిస్టెంట్ డైరక్టర్ వెంకటేశ్వర్‌రెడ్డి రైతులకు వివరిస్తున్నారు.

**పైముడత...**
వాతావరణంలో మార్పులు ఉన్నప్పుడు లేదా మెట్ట వాతావరణం ఏర్పడినప్పుడు తామర పురుగులు పంటను ఆశిస్తాయి. ఇవి మొక్క అడుగు భాగాన చేరి రసం పీల్చడం వల్ల పై ముడత ఏర్పడుతుంది. నివారణకు లీటరు నీటికి ఎసిఫెట్ 2 గ్రాములు లేదా 3 మిల్లీ లీటర్ల ట్రేసర్ 0.5 మిల్లీ లీటర్లు పిచికారి చేయాలి.

**కింది ముడత...**
నత్రజని వాడకం ఎక్కువగా ఉన్నప్పుడు మైట్స్ జాతికి చెందిన నల్లి పురుగులు ఆకుల అడుగు బాగాన చేరి రసం పీల్చివేయడం కారణంగా ఆకులు పడవ మాదిరిగా తిరగబడి ముడతగా మారతాయి, దీని నివారణకు లీటరు నీటికి బ్లాక్ సల్ఫేర్ 3 గ్రాములు లేదా డైకోఫాల్ 5 మిల్లీ లీటర్లు లేదా జోలోన్ 3 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. ఇలా మందులను మార్చుకుంటూ 15 రోజుల వ్యవధిలో 3 సార్లు పిచికారి చేసి నత్రజని వాడకాన్ని తగ్గించాలి. ఎట్టి పరిస్థితుల్లోను ఎసిఫెట్ మందును పిచికారి చేయవద్దు.


కడప మండలం చలమారెడ్డిపల్లె వద్ద సాగు చేసిన మిరప పంటకు ఆశించిన తెగులు

**మిడ్జిఈగ..**
మిరప పంట పూత దశలో ఉన్న సమయంలో పూతలో మిడ్జిఈగ పురుగులు చేరి కాయను తినడం ప్రారంభిస్తుంది. దీని వల్ల కాయ ఎదుగదల నిలిచిపోయి కాయ వంకరగా మారుతుంది. దీని నివారణకు లీటరు నీటికి ట్రైజోఫాల్ 2.5 మిల్లీ లీటర్లు కలిపి పిచికారి చేయాలి. వారం రోజుల లోపల లీటరు నీటికి క్లోరోఫైరిపాస్ 2 మిల్లీ లీటర్లు లేదా అల్టెన్‌టోన్ ఎకరానికి 2 మిల్లీ లీటర్లు లేదా మార్షల్ 2 మిల్లీ లీటర్ల మందును కలిపి పిచికారి చేయాలి.


పై ముడత ఆశించిన మిరప మొక్కలు

**కాయతొలుచు పురుగు...**
పూత దశ అనంతరం వచ్చే కాయల్లో కాయతొలుచు పురుగు చేరి నాశనం చేస్తుంది. క్రమంగా ఇది పంట మొత్తానికి విస్తరించి కాయలను తొలిచి నష్టపరుస్తుంది. దీని నివారణకు ప్రోక్లేన్ ఎకరానికి 100 గ్రాములు లేదా రియాన్ 200 మిల్లీ లీటర్లు ఒక డ్రమ్మునకు కలుపుకుని పిచికారి చేయాలి.

**పూత రాలుట..**
భూమిలో తేమ ఎక్కువగా ఉన్నప్పుడు పూత రాలిపోతుంది. దీని నివారణకు ప్లానోఫిక్స్ (నాప్తాలిక్ ఎసిటెక్ యాసిడ్) హార్మోన్ మందును ఒక డ్రమ్మునకు 5 మిల్లీ లీటర్లు కలుపుకుని పిచికారి చేయాలి.

**పిండినల్లి...**
వాతావరణంలో ఏర్పడిన పరిస్థితుల కారణంగా చెట్టు కాండం, కొన ఇగుర్లకు తెల్లటి కవచంతో కూడిన పురుగులు ఆశిస్తాయి. దీనివల్ల చెట్టు ఎదుగుదల ఆగిపోయి క్రమంగా ఎండిపోతుంది. దీని నివారణకు లీటరు నీటికి ప్రొఫినోపాస్ 2 మిల్లీ లీటర్లు లేదా సల్ఫేర్ 0.5 గ్రాములు కలిపి పిచికారి చేయాలి. ఈ విధంగా మిరప పంటలో తెగుళ్లు, పురుగులు ఆశించి నష్టపరుస్తున్నాయి. రైతులు ఆయా పురుగులను, తెగుళ్లను గుర్తించి సకాలంలో సస్యరక్షణ చేపడితే నష్టాన్ని నివారించుకోవచ్చు.

**కొమ్మకుళ్లు :** వాతావరణంలో తేమ అధికంగా ఉన్నప్పుడు, మంచు అధికంగా కురుస్తున్నప్పుడు శిలీంద్రాలు మొక్కల కాండంపై చేరతాయి. దీని వల్ల మొక్క క్రమంగా కుళ్లినట్లు మారి చనిపోతుంది. నివారణకు కాపర్ ఆక్సీక్లోరైడ్ ఒక డ్రమ్ముకు 30 గ్రాములతోపాటు ప్లాంటమైసిన్ 3 గ్రాములు కలిపి పిచికారి చేయాలి. అవి దొరక్కపోతే క్యాపిటాన్ లేదా ఎం–45 మందును 3 గ్రాములు వారం రోజుల వ్యవధిలో రెండు సార్లు మార్చి మార్చి పిచికారి చేయాలి.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం


రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఈశ్వర్

రాజంపేట:

రాజంపేట–రాయచోటి రోడ్డులో కూచివారిపల్లె సమీపంలో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఈశ్వర్(35) అనే యువకుడు దుర్మరణం చెందాడు. పట్టణ సీఐ యుగంధర్ కథనం మేరకు.. ఈశ్వర్, రమేష్ అనే యువకులు మోటారు బైకులో ఆకేపాడుకు వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈశ్వర్ అక్కడికక్కడే మృతి చెందగా, స్వల్పంగా గాయపడిన రమేష్ భయపడి కనిపించకుండాపోయాడు. మద్యం మత్తులో ఈ ప్రమాదం జరిగినట్లు అనుమానిస్తున్నారు. బైకులో వస్తున్న వీరు అదుపుతప్పి పడ్డారా? వీరిని మరో వాహనం ఏమైనా ఢీ కొన్నదా? అన్న కోణంలో పోలీసులు ఆరా తీస్తున్నారు. పోలీసులు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## అంతర్ రాష్ట్ర ఎర్రచందనం స్మగర్లపై పీడీ యాక్ట్

- జిల్లా ఎస్పీ బాబూజీ అట్టాడ వెల్లడి


జంగాల శివశంకర్ (ఫైల్)


గుడ్డేటి రామనాథ రెడ్డి (ఫైల్)


కొయ్య రామచంద్ర (ఫైల్)

**కడప అర్బన్ :** ముగ్గురు అంతర్ రాష్ట్ర ఎర్రచందనం స్మగ్లర్లపై పీడీ కేసు నమోదుచేసినట్లు జిల్లా ఎస్పీ బాబూజీ అట్టాడ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వీరిలో జంగాల శివశంకర్, గుడ్డేటి రామనాథరెడ్డి, కొయ్య రామచంద్ర ఉన్నారు.

■ జిల్లాలోని ఒంటిమిట్ట మండలం చింతరాజుపల్లెకు చెందిన, ప్రస్తుతం తిరుపతి పట్టణం ధనలక్ష్మి నగర్‌లో నివాసం ఉంటున్న శివశంకర్ అలియాస్ మంటపంపల్లె శివ అలియాస్ శివ 11 సంవత్సరాలుగా ఎర్రచందనం అక్రమ రవాణాకు పాల్పడుతూ ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన అంతర్ రాష్ట్ర, అంతర్జాతీయ ఎర్రచందనం స్మగ్లర్లతో సంబంధాలు ఏర్పరచుకున్నారు. జిల్లాలో మొత్తం 61 కేసులు ఇతనిపై నమోదయ్యాయి.

■ జిల్లాలోని చాపాడు మండలం అన్నవరం పంచాయతీ చెండ్లూరు గ్రామానికి చెందిన గుడ్డేటి రామనాథరెడ్డి అలియాస్ విజయమూరు రామనాథరెడ్డి (ప్రస్తుతం నెల్లూరు జిల్లా విజయమూరు మండలం, యెర్రబల్లిపాలెంలో నివశిస్తున్నాడు) దుబాయ్‌లో ఉన్న సాహుల్ భాయ్‌కు ప్రధాన అనుచరుడు. ఇతనికి కర్ణాటక, తమిళనాడు, ఢిల్లీ, మహారాష్ట్ర, తదితర రాష్ట్రాలకు చెందిన అంతర్జాతీయ ఎర్రచందనం స్మగ్లర్లతో సంబంధాలు ఏర్పరచుకున్నాడు. జిల్లాలో మొత్తం 40 కేసులు ఇతనిపై నమోదయ్యాయి.

■ జిల్లాలోని సుండుపల్లి మండలం, రాచవాండ్లపల్లెకు చెందిన కొయ్య రామచంద్ర మూడు సంవత్సరాల నుంచి ఎర్రచందనం అక్రమరవాణాకు పాల్పడుతూ ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన అంతర్రాష్ట్ర, అంతర్జాతీయ ఎర్రచందనం స్మగ్లర్లతో సంబంధాలు పెట్టుకున్నాడు. జంగాల శివశంకర్‌కు ప్రధాన అనుచరుడిగా ఉన్నాడు. జిల్లాలో ఇతనిపై 13 కేసులు నమోదయ్యాయి. ఏడాది కాలంలో ఇప్పటి వరకు 22 మంది అంతర్జాతీయ, అంతర్రాష్ట్రీయ ఎర్రచందనం స్మగ్లర్లపై పీడీ కేసు నమోదు చేసి జైలుకు పంపినట్లు ఎస్పీ వెల్లడించారు.

# దూసుకొచ్చిన మృత్యువు

- మద్యం మత్తులో వాహనం నడిపిన డ్రైవర్..
- జనంపైకి దూసుకురావడంతో ముగ్గురు మృత్యువాత
- కొత్తసంవత్సరంలో మూడు కుటుంబాల్లో విషాదం

మైదుకూరు టౌన్ :

తెల్లవారితే నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాల్సిన ఆ కుటుంబాల్లో విషాద ఛాయలు అలుముకొన్నాయి. ఆనందోత్సాహాల మధ్య వేడుకలు జరుపుకోవాలని ఆశించిన ఆ కుటుంబానికి పెద్ద దిక్కును దూరం చేసి శాశ్వతంగా చీకటిని కమ్మేసింది. సాయం సంధ్య స్నేహితులతో సరదాగా గడిపేందుకు వచ్చిన వారిపై ఓ వాహనం మృత్యువులా దూసుకొచ్చింది. మద్యం మత్తు.. డ్రైవర్ నిర్లక్ష్యం.. వెరసి ఆ కుటుంబాల్లో మరచిపోలేని విషాదం మిగిల్చింది..

మైదుకూరు పట్టణంలో ఆదివారం సాయంత్రం ట్రాన్స్‌కో అధికారుల అద్దె వాహనం (ఏపీ04 టీడబ్ల్యూ 2019) డ్రైవర్ బాషా మద్యం సేవించి వాహనం నడపడంతో ముగ్గురు మృత్యువాత పడగా, మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ఆదివారం ట్రాన్స్‌కో అధికారులు వాహనం బయటకు తీయకున్నా డ్రైవర్ మద్యం మత్తులో వాహనం బయటకు తీసి రోడ్డు పక్కన ఉన్న జనాలపై దూసుకెళ్లాడు. ఊహించని విధంగా జరిగిన ఈ సంఘటనలో ఓంశాంతి నగర్‌కు చెందిన రామిశెట్టి రవికుమార్ (40), కర్నం వీధికి చెందిన దొడ్ల సుబ్బారాయుడు(29), జోసఫ్ పేటకు చెందిన దేవగుడి రాముడు (55)లు మృతి చెందగా నీరుకట్టు చంద్రమోహన్ అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి.


మృత్యువులా జనాల్లోకి దూసుకొచ్చిన క్యాంపర్ వాహనం

### కేక్ తీసుకొస్తానని వెళ్లి..

కొత్త సంవత్సరం కదా పాపకు బట్టలు, కేక్ తీసుకొస్తాను అని భార్య పూర్ణకు చెప్పి ఇంటి నుంచి వెళ్లిన దొడ్ల సుబ్బారాయుడు అలా నడుచుకుంటూ రోడ్డుపై వెళుతుండగా ఒక్కసారిగా వెనుక భాగంలో వాహనం ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఇంటి నుంచి వెళ్లిన భర్త ఎంతకూ తిరిగి రాకపోవడంతో ఫోన్ చేయగా ఫోన్ ఎత్తిన వారు భర్త మరణించాడని చెప్పడంతో ఆమె గుండెలు బాదుకుంటూ పరుగెత్తుకుని వచ్చి విలపించింది. సుబ్బారాయుడుకు ఒక్కగానొక్క కుమార్తె చిన్ని. పాపకు పుట్టుకతోనే మాటలు రావు, వినిపించదు. తల్లి ఏడుపు చూసిన పాప బోరున విలపిస్తూ ఉండటంతో చూసిన ప్రతి ఒక్కరూ కంట తడిపెట్టారు.


దొడ్ల సుబ్బారాయుడు

### సరదాగా స్నేహితులను కలిసేందుకు వెళ్లి...


మృతి చెందిన రామిశెట్టి రవికుమార్


నంద్యాల రోడ్డులోని కాలువ కట్ట సమీపంలో ప్రస్తుతం నీరు ప్రవహిస్తుండటంతో ఎక్కు మంది ప్రజలు ఆహ్లాదం కోసం కాలువ కట్ట వద్ద కూర్చుంటూ ఉంటారు. నూతన వేడుకల సంబరాల గురించి సరదాగా స్నేహితులతో మాట్లాడుతున్న రామిశెట్టి రవికుమార్‌పై ఒక్కసారిగా క్యాంపర్ వాహనం మృత్యువులా దూసుకురావడంతో క్షణాల్లో అతని ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. స్నేహితులను కలిసి వస్తానని చెప్పిన రవికుమార్ తిరిగిరాని లోకానికి వెళ్లిపోవడంతో కుటుంబీకులు మృతదేహం వద్ద కన్నీరు మున్నీరయ్యారు.

### కొద్ది నిమిషాల్లో ఇంటికి వస్తానని చెప్పి..

అమ్మా.. మరో 10 నిమిషాల్లో ఇంటికి వస్తా.. భోజనం ఉంచు అని జోసఫ్‌పేటకు చెందిన దేవగుడి రాముడు తన కూతురితో చెప్పిన కొద్ది నిమిషాల్లోనే మృత్యువు వెంటాడి మరీ చంపింది. నంద్యాల రోడ్డులో నుంచి జోసఫ్‌పేటకు ద్విచక్ర వాహనంలో వెళుతుండగా ఎదురుగా క్యాంపర్ వచ్చి ఢీ కొట్టడంతో రెండు కాళ్లు తెగి పక్కన పడ్డాయి. తీవ్ర గాయాలైన రాముడును ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా రక్తస్రావం ఎక్కువగా ఉండటంతో కొద్ది సేపటికే మృతిచెందాడు.


మృతిచెందిన దేవగుడి రాముడు

## అంకెలు కలపండి రంగులు వేయండి







పక్కన రెండు బొమ్మల మధ్య 10 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.

**నాన్నా చెప్పవా**

# గాల్లోంచి నీటిని వేరు చేయవచ్చా?




గాల్లో అనేక వాయువులతో పాటు నీటి ఆవిరి కూడా ఉంటుందన్న సంగతి మీకు తెలుసు కదా. గాలి లోని ఈ నీటి ఆవిరిని చల్లార్చి, వేరు చేయడం ద్వారా మనం మంచి తాగునీటిని పొందవచ్చు. ఈ సూత్రాన్ని ఆధారంగా చేసుకుని ''వాటర్ మిల్'' (జలయంత్రం) పేరుతో శాస్త్రజ్ఞులు ఈ మధ్యనే ఒక ప్రత్యేక పరికరాన్ని రూపొందిం చారు. వాటర్ ఫిల్టర్ లాగా చాలా సులభంగా వాడుకొనేందుకు వీలయ్యే ఈ సాధనం త్వరలోనే ప్రపంచమంతటా అందుబాటు లోకి వస్తుందని అంటున్నారు. ఏ ప్రదేశంలో ఉంచినప్పటికీ అక్కడి గాలిని స్వీకరించి, అందులోని నీటి ఆవిరిని వేరుచేసి, దానిని చల్లార్చి నీరుగా మార్చి ఈ పరి కరం మనకు అందిస్తుంది. ఎడారి ప్రాంతాలు, నీటికి కటకటగా వుండే ప్రాంతాల వారికి 'వాటర్‌మిల్' ఒక వరం లాంటిదే అన డంలో ఎలాంటి సందేహం లేదు. అయితే ఇప్పటికి కొన్ని వేల సంవత్సరాల కిందట మన భూగోళం మీద కొన్ని ప్రాంతాలకు చెందిన ప్రజలు ఇలాంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ తమ నీటి అవసరాలను తీర్చుకోవడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది. క్రిమియా అనే ఎడారి ప్రాంతంలో నివసించే ప్రజలు దాదాపుగా ఒక పిరమిడ్ ఆకారంలో వుండే కట్టడాలను నిర్మించి వాటి సాయంతో మంచినీటిని ఉత్పత్తి చేసుకునే వారు.


సముద్రం నుంచి బయలుదేరి ఎడారి మీదుగా ప్రయాణించే గాలి కొన్ని ప్రత్యేకమైన ఏర్పాట్ల ద్వారా పిర మిడ్ (లాంటి కట్టడం) లోకి వెళ్లేది. ఆ వేడిగాలి పిరమిడ్‌లోకి వెళ్లగానే దాని లోపలి గోడలకు తగిలి చల్లబడేది. ఇందుకు అనువుగా ఆ కట్టడం లోపలి గోడల్లో లెక్కలేనన్ని రంధ్రాలు, చిన్న చిన్న సొరంగ మార్గాలు వుండేవి. ఇలా సముద్రపు గాలి చల్లబడగానే అందు లోని నీటి ఆవిరి చిన్న చిన్న తుంపరల్లాగా పిరమిడ్ గోడలకు అంటుకొనేది. ఈ ప్రక్రియ మళ్లీ మళ్లీ జరుగుతూ వుండడంతో చిన్న చిన్న నీటి తుంపరలు క్రమేణా పెద్ద చుక్కలుగా మారి, రాతి కట్టడం గోడల వెంబడి జారి కిందికి చేరుకునేవి. ఆ విధంగా కట్టడం కింది భాగంలో పెద్ద మొత్తంలోనే నీరు సేకరించబడేది. పురాతత్వ శాస్త్రజ్ఞులు జరిపిన తవ్వకాలలో ఇలాంటి కట్టడాలు బయట పడినప్పుడు వారి తెలివితేటలకు నిజంగానే అందరూ ముక్కుమీద వేలేసుకున్నారు.

**లెక్కించండి**

కింది బొమ్మలో ఎన్ని త్రికోణాలు ఉన్నాయో లెక్కించండి




**కింద ఇచ్చిన ఆవు బొమ్మను పక్కన ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి.**



పక్కన ఉన్న ఆరు నీడలలో కింద రంగులలో ఉన్న బొమ్మ అసలైన నీడ ఏదో గుర్తించండి





త్రికోణాలు: 28

వైఎస్‌ఆర్‌ జిల్లా | సోమవారం | జనవరి | 1 | 2018 సాక్షి



కొత్త సంవత్సరం సందర్భంగా ఆదివారం అర్ధరాత్రి కడపలోని ఏడురోడ్లకూడలిలో యువత ఆనందోత్సాహం





న్యూఇయర్‌ సందర్భంగా సీఎస్‌ఐ చర్చిలో ప్రార్థనలు చేస్తున్న విశ్వాసులు (ఇన్‌సెట్‌) సందేశం ఇస్తున్న బిషప్‌ ప్రసాదరావు

## 3, 4 తేదీల్లో లూయీ బ్రెయిలీ జయంతి

కడప కల్చరల్‌: అంధుల లిపి నిర్మాత లూయీ బ్రెయిలీ జయంతిని పురస్కరించుకుని జనవరి 3, 4 తేదీలలో కడప నగరంలోని ప్రభుత్వ అంధుల పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని రాయల్‌ అంధుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సాంబశివుడు తెలిపారు. ఈ కార్యక్రమానికి జేసీ–2 శివారెడ్డి, పర్యాటకశాఖ ఆర్డీ జి.గోపాల్‌ హాజరవుతారన్నారు. ఈ సందర్భంగా అంధులైన ఉద్యోగులకు ఆటలపోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. 3, 4 తేదీలలో మెడికల్‌ క్యాంపు కూడా నిర్వహిస్తామన్నారు. జిల్లాలోని అంధులైన ఉద్యోగులంతా కార్యక్రమాలకు హాజరు కావాలని కోరారు.

## వస్తున్నా.. విశేషాలెన్నో మోసుకొస్తున్నా!





కొత్త సంవత్సరం వచ్చేసింది.. ఎప్పటిలాగే ఈసారి పలు విశేషాలను మూటగట్టుకుని వస్తోంది. ఎన్నో ఆసక్తికరమైన అంశాలు, మరెన్నో వింతగొలిపే విశేషాలతో మనని అలరించేందుకు నూతన సంవత్సరం అందుబాటులోకి వచ్చేసింది. పలు ఆసక్తికరమైన విశేషాలను 'న్యూ'తన సంవత్సరం కేలండర్‌ నుంచి సేకరించి 'సాక్షి' పాఠకులకు ప్రత్యేకంగా అందజేస్తున్నాం. – కడప కల్చరల్‌

- 2018వ సంవత్సరం సోమవారంతో మొదలై సోమవారంతోనే ముగుస్తుంది.
- ఏప్రిల్‌, జులై, సెప్టెంబరు, డిసెంబరు మాసాలలో ఐదేసి ఆదివారాలు ఉన్నాయి.
- భోగి, ఉగాది, శ్రీరామనవమి, మహావీర్‌జయంతి, కృష్ణాష్టమి, మొహర్రం, గుడ్‌ ఫ్రైడే పండుగలన్నీ ఆదివారం నాడే వస్తున్నాయి.
- సంక్రాంతి కనుమ, శివరాత్రి, హనుమజ్జంతి, గీతాజయంతి, వైకుంఠ ఏకాదశి, షబ్బేబరాత్‌, క్రిస్మస్‌ ఈ పండుగలన్నీ మంగళవారంనాడే వస్తున్నాయి. హనుమజ్జయంతి ఆ స్వామి భక్తులు శుభకరమైనదిగా భావించే మంగళవారం నాడు వస్తుండడం విశేషం.
- ఆదివారం అమావాస్య ఈ ఏడాదిలో సెప్టెంబరు 9 మాత్రమే వస్తుంది.

### పున్నమి, అమావాస్య దోబూచులు

ఒకే నెలలో రెండు పున్నమిలు వస్తాయా? అసలు పున్నమే లేని నెల అంటూ ఉంటుందా? 2018ని పరిశీలిస్తే ఇది నిజమేనని తెలుస్తోంది. ప్రతి మాసంలో పౌర్ణమి, అమావాస్యలు ఉండడం అత్యంత సహజం. కానీ ఈ సంవత్సరం జనవరి, మార్చి మాసాల్లో ఒక్కో నెలలో పున్నమి రెండుసార్లు రాగా, మార్చిలో కేవలం అమావాస్య మాత్రమే వచ్చింది. ఆ మాసంలో అసలు పున్నమిరోజే లేకపోవడం అరుదైన విశేషం.జనవరి 2, 31 తేదీలలో పౌర్ణమి వస్తుంది. అలాగే మార్చిలో కూడా 2, 31 తేదీలలో పౌర్ణమి వస్తోంది. అంటే జనవరి, మార్చి మాసాల్లో రెండేసి పున్నమి లు ఉన్నాయి.ఇలా ఇన్ని విశేషాలతో వస్తున్న 2018 ప్రజలందరి జీవితాల్లో ఆనందాలు నింపాలని ఆకాంక్షిద్దాం. సంతోషంగా స్వాగతిద్దాం..!

# నయా..జోష్‌

- కిటకిటలాడుతున్న మార్కెట్లు
- జోరుగా కేకుల విక్రయాలు
- వస్త్ర దుకాణాల్లో సందడి

కడప కల్చరల్‌:

ఉప్పొంగే ఉత్సాహం...అంతటా ఉల్లాసం....అంతులేని ఆనందాన్ని ఒడిసి పట్టుకుని సొంతం చేసుకుని సొంతం ఆస్వాదించాలన్న ఆత్రం. యువతలో అలుపెరుగని నయా జోష్‌. కొత్త సంవత్సరానికి కొంగొత్త రీతిలో ఘనంగా స్వాగతం పలికేందుకు జిల్లాలో ఎవరెంతవరకు వారు స్థాయిని బట్టి ఘనంగా ఏర్పాట్లు చేసుకున్నారు. ఎన్ని పండుగలు వచ్చినా కొత్త సంవత్సరం వచ్చే సమయాన వచ్చే ఆనందమే వేరని ఈ దృశ్యాలు చెప్పకనే చెబుతున్నాయి.

కొత్త సంవత్సరం హంగామా డిసెంబర్‌ 31నే మొదలైంది. ఈ సందర్భంగా జిల్లా మార్కెట్లు జనం సందడితో కళకళలాడుతున్నాయి. వస్త్ర దుకాణాలు, రెడీమేడ్‌షాపులు కిటకిటలాడాయి. ఆదివారమైనా నగరంలోని అన్ని ప్రధాన బజార్లు తెరిచే ఉంచారు. వ్యాపారాలు జోరుగా సాగడంతో కడప నగరంలోని ప్రధాన బజారు వైవీ స్ట్రీట్‌ రద్దీగా మారింది. కుటుంబ సభ్యులతోకలిసి ప్రజలు నూతన సంవత్సర వేడుకలను నిర్వహించుకున్నారు. జిల్లా వ్యాప్తంగా కేవలం నూతన సంవత్సర వేడుకలకు సంబంధించి దాదాపు రూ. 15 కోట్ల వ్యాపారం జరిగినట్లు సమాచారం. కడప నగరం ప్రత్యేకించి భారీగా కేకుల ప్రదర్శన ఈ సంవత్సరం నిర్వహించకపోవడంతో బేకరీల వద్ద జనం సందడి పెరిగింది. స్వీట్ల దుకాణాలు కూడా జనంతో కళకళలాడాయి. మొబైల్‌, పాదరక్షల దుకాణాలు, డైరీలు, గిఫ్ట్‌ దుకాణాలలో కూడా వ్యాపారాలు బాగా జరిగాయి. ప్రత్యేకశిబిరాలు ఏర్పాటు చేసి ద్విచక్ర వాహనాల కంపెనీలు భారీగా వ్యాపారాలు నిర్వహించాయి. హోటళ్లు, ఐస్‌క్రీమ్‌ పార్లర్లలో ఒక దశలో సీట్లు దొరకని పరిస్థితి ఏర్పడింది.





విక్రయానికి సిద్ధంగా ఉన్న నూతన సంవత్సర కేకులు

### పూలకు డిమాండ్‌

నూతన సంవత్సర సందర్భంగా ఉద్యోగులు అధికారులను కలిసేటపుడు పూలమాలలు, బొకేలు తీసుకు వెళ్లడం పరిపాటి. ఈ కారణంగా పూలకు విపరీతమైన గిరాకీ ఏర్పడింది. రూ. 75లకు విక్రయించే పూలమాల రూ. 200, చిన్న గులాబీ మాల రూ. 500గా విక్రయించారు. ఇతర రకాల సాధారణ పూలు కూడా కిలో రూ. 200–300కు పైగా విక్రయించారు.





వైవీ స్ట్రీట్‌లో ప్రజల రద్దీ, వైఎస్సార్‌ సీపీ కార్యాలయంలో కమలాపురం నేతల సమక్షంలో కేక్‌ కట్‌ చేస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

## కథలు కావవి.. విజ్ఞాన సర్వస్వం

కడప కల్చరల్‌: శాతవాహన చక్రవర్తి హాలుడు రచించిన గాథా సప్తశతి కేవలం కథలే కావని, విజ్ఞాన సర్వస్వాలుగా చూడాలని, అందులోనూ అవి తొలి విజ్ఞాన సర్వస్వం అని కేంద్ర సాహిత్య అకాడమి పురస్కార గ్రహీత, ప్రముఖ రచయిత ఆచార్య కేతు విశ్వనాథరెడ్డి అన్నారు. డాక్టర్‌ అనుపాటి సుబ్బరాయుడు రచించిన 'గాథా సప్తశతి–సౌందర్యగాథ' గ్రంథాన్ని ఆయన ఇతర అతిథులతో కలిసి ఆవిష్కరించారు. ఆదివారం స్థానిక బ్రౌన్‌ గ్రంథాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్‌ కేతు విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ ఈ గ్రంథాన్ని పాఠకుల అభిరుచికి అనువుగా తీర్చిదిద్దడం ప్రశంసనీయమన్నారు. సభాధ్యక్షులు, ప్రసిద్ధ సాహితీ విమర్శకులు ఆచార్య రాచపాలెం చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ మహాభారతంలోని విశిష్ట లక్షణాలన్నీ గాథా సప్తశతికి ఉన్నాయని, ఇది తెలుగువారి గ్రామీణ జీవన భారతమని పేర్కొన్నారు. ప్రముఖ కవి డాక్టర్‌కోడూరు ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ కావ్యం శృంగార భరితంగా కనిపించినా ఆనాటి తెలుగు వారి జీవితసత్యాలను తెలిపిన ఏకైక కావ్యమన్నారు. తెలుగు ఉపాధ్యాయులు డాక్టర్‌ సాయిప్రసాద్‌ ఆ గ్రంథాన్ని సమీక్షించారు. పలువురు సాహితీ ప్రముఖులు పాల్గొన్నారు.



గ్రంథావిష్కరణలో డాక్టర్‌ కేతు విశ్వనాథరెడ్డి, ఆచార్య రాచపాలెం తదితరులు



ప్రజా సంకల్ప యాత్ర

# నవ సంకల్పం

Praja Sankalpa Yaatra



నోటమాటరాని రైతులు
'పట్టు' తప్పుతున్న అన్నదాతలు
అప్పుల కుంపటిలో అక్కాచెల్లెమ్మలు
వైద్యానికి దూరమవుతున్న బడుగు జీవులు
పింఛన్ కోసం ఎదురు చూస్తున్న అవ్వాతాతలు..
కరువు నేలపై కంటికి కన్పించే దృశ్యాలు.



కొత్త ఏడాది సరికొత్తగా ఉండాలని..
సమస్యలన్నీ సమసిపోవాలని..
కర్షకుల కష్టాలు తొలగిపోవాలని..
రాజన్న కలలు నెరవేరాలని..
నవ సంకల్పంతో అడుగులేస్తున్న జగనన్నకు జనం బ్రహ్మరథం పట్టారు. ప్రజా సంకల్పయాత్రలో భాగంగా మూడో రోజు ఆదివారం జననేతకు తంబళ్లపల్లె నీరాజనం పలికింది.

## కొండంత ఓదార్పు



పెద్దమ్మకు ధైర్యం చెబుతున్న జగన్

## పెద్ద దిక్కు నువ్వే



అవ్వ సమస్యను ఆలకిస్తూ..

## సంతోషాల సెల్ఫీ



జగనన్నతో సెల్ఫీ

## అన్న దీవెన



చిన్నారికి నామకరణం చేసి..
చెల్లెమ్మను ఆశీర్వదిస్తూ..



అన్నయ్య దీవెన : చెల్లెమ్మలను ఆప్యాయంగా పలకరిస్తున్న జగనన్న

## చిట్టి తల్లికి నామకరణం




చిన్నారికి విజయమ్మ అని నామకరణం చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి



సంఘ మిత్రల సమస్యలు వింటూ..

## కొండంత ఆసరా..



అవ్వా.. మీ వెంటే ఉంటా..

## జ'గ'నానందం



జగన్‌ను చూసేందుకు మేడలెక్కిన అభిమానులు

## ఆరోగ్యంపై ఆరా



కన్నీళ్లు తుడుస్తూ..

## భవిష్యత్‌కు భరోసా



రాజన్న బిడ్డను చూసి ఆనందం

## ఆప్యాయతకు అండ



కష్టాలు వింటూ ..

## విరిసి..మురిసి

పూల బాటలో పాదయాత్ర





అన్నయ్యతో చెల్లెమ్మలు



నిఘా నీడ : డ్రోన్ కెమెరాలతో పరిశీలన



మహా నివాళి: వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి నివాళులు అర్పించేందుకు వెళుతున్న జగన్‌మోహన్ రెడ్డి

## ఓటేయలేదని..



'అయ్యా.. రెండేళ్ల క్రితం నాకు యాక్సిడెంట్ అయ్యి కాలు విరిగింది. ఆస్పత్రికి వెళితే కాలు తీసేసినారు. తిండి కూడా లేకుండా అల్లాడతా ఉండా. పింఛన్ కోసం రెండుసార్లు జన్మభూమిలో కాగితాలిచ్చినా. ఓసారి పేరు కూడా వచ్చింది. కానీ నేను టీడీపీ వాడిని కాదని పింఛన్ ఆపేసినారు' అంటూ తంబళ్లపల్లెలోని రేణిమాకులపల్లెకు చెందిన జబ్బార్ వాపోయాడు. మీరే న్యాయం చేయాలంటూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని అభ్యర్థించాడు. రేణిమాకులపల్లెకు చెందిన 48 ఏళ్ల మహబూబ్‌బాషా మాట్లాడుతూ తనకు పుట్టిన కొన్నాళ్లకే రెండు కాళ్లూ పనిచేయడం మానేశాయని, పింఛన్ ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నట్లు వాపోయాడు. – చిత్తూరు అర్బన్

## 'పట్టు'తప్పుతున్నాం!



'పక్కనున్న కర్ణాటక రాష్ట్రంలో పట్టు రైతులకు గవర్నమెంటు మంచి ఇన్‌సెంటివ్ ఇస్తా ఉండాది. మన ప్రభుత్వం ఏమీ పట్టించుకోవడం లేదు. రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. ఏటా ఆరు పంటలు వేస్తా ఉండాం. ఎప్పుడూ రైతు అడిగిన ధర ఇవ్వలేదు. పట్టు గూళ్లు అమ్మితే.. కష్టం కూడా దక్కేదిలేదు. మీరు పెద్ద మనసు చేసుకుని పట్టుగూళ్లకు రూ.వంద ఇన్‌సెంటివ్ ఇస్తే మాబోటి రైతులకు ఎంతో మేలు జరుగుతుంది..' అంటూ ప్రతిపక్ష నేత జగన్‌మోహన్‌రెడ్డిని మదనపల్లె కోళ్ల బైలుకు చెందిన అక్కుల్‌రెడ్డి కోరారు. – చిత్తూరు అర్బన్

## ప్రశ్నిస్తే అరెస్టులు



'అన్నా.. 18 ఏళ్లుగా వెలుగు పథకంలో పనిచేస్తున్నాం. ఇప్పుడు సంఘమిత్రలుగా ఉన్నాం. ప్రభుత్వం చేపట్టే ప్రతి ఒక్క పనినీ ప్రజల్లోకి తీసుకెళ్తున్నాం. ప్రతి పల్లెకూ తిరుగుతున్నాం. కానీ మాకిచ్చేది నెలకు రూ.1,250లే. అది కూడా గ్రామ సంఘం నుంచి తీసుకోమంటా ఉండారు. కనీసం ఉద్యోగ భద్రత లేదు. దానిక్కూడా బాధ లేదు. మమ్మల్ని మనుషులుగా గుర్తిస్తేచాలు. మా డిమాండ్లపై ప్రభుత్వాన్ని నిలదీద్దీమన్నా.. ధర్నా చేద్దామనుకున్నా వెంటనే అరెస్టు చేసేస్తా ఉండారు. ఇదేం పద్ధతన్నా' అంటూ తంబళ్లపల్లె మండలం ఎర్రసానిపల్లెకు చెందిన మహిళలు ప్రతిపక్ష నేత జగన్‌మోహన్‌రెడ్డికి విన్నవించారు. సంఘమిత్ర వ్యవస్థను పటిష్టం చేయాలని, నెలకు రూ.15 వేల వేతనం ఇవ్వాలని కోరారు. – చిత్తూరు అర్బన్

## బాబు మోసం



'డ్వాక్రా రుణాల మాఫీ పేరిట సీఎం చంద్రబాబు మహిళా లోకాన్ని మోసం చేశారు. ఇప్పుడు పసుపు కుంకుమ పేరుతో మూడు వేల రూపాయలిచ్చి, అదికూడా అకౌంట్లో నుంచి డ్రా చేసుకోకూడదని ఆంక్షలు పెట్టారు. పావలా వడ్డీ కూడా రద్దు చేయలేదు. వాటిపై రూ.1.5 పైసలు వడ్డీ కడుతున్నాం' అంటూ జల్లావారిపల్లెకు చెందిన గణేష్ మహిళా సంఘ సభ్యురాలు సరస్వతమ్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. పాదయాత్రలో పాల్గొన్న మహిళలు జగన్‌మోహన్ రెడ్డికి కష్టాలు తెలియజేశారు. – తంబళ్లపల్లె